తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
04-09-2026
శుక్రవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 207
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575




# టీజీఎస్పీడీసీఎల్‌లో సీల్డ్ కవర్ బదిలీలు!

## కీలకమైన ఫోకల్ పోస్టులన్నీ ఆంధ్ర అధికారులకేనా?

- కీలకమైన ఫోకల్ పోస్టులన్నీ ఆంధ్ర అధికారులకేనా?
- బదిలీల ప్రక్రియపై పెను దుమారం
- పదవీ విరమణకు ఆరు నెలలే ఉన్న గిరిజన సీజీఎంను అకారణంగా బదిలీ చేసిన వైనం
- బోర్డు నిబంధనలను సైతం తుంగలో తొక్కిన యాజమాన్యం
- ఇబ్రహీంబాగ్ ఏడీఈ స్థానాన్ని నాన్ ఫోకల్ అధికారులను కాదని ఆంధ్రా నేతకు అప్పగింత
- గతంలో 70 lలక్షల ముడుపుల ఆరోపణలతో వివాదాస్పదమైన ఇబ్రహీంబాగ్ పోస్టింగ్
- ఐదేళ్లుగా నాన్ ఫోకల్‌లో ఎదురుచూస్తున్న 40 మంది తెలంగాణ అధికారులు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో ఇటీవల జరిగిన బదిలీలు, పోస్టింగుల వ్యవహారం తీవ్రస్థాయి వివాదానికి దారితీసింది. ఎప్పుడు బదిలీల ప్రక్రియ చేపట్టినా కీలకమైన, అత్యంత ప్రాధాన్యత కలిగిన 'ఫోకల్' పోస్టుల్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులకే పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి.

అయితే తాజాగా వెలువడిన బదిలీ ఉత్తర్వుల్లో యాజమాన్యానికి నేరుగా ఉన్నత స్థాయి నుంచి 'సీల్డ్ కవర్' అందిందని, అందులో ఉన్న పేర్లకే ఎంపిక చేసిన స్థానాలను కట్టబెట్టారని సంస్థ అంతర్గత వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.

పదోన్నతి పొందిన అధికారులకు ఖాళీగా ఉన్న స్థానాల్లో నిబంధనల ప్రకారం పోస్టింగులు ఇవ్వాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా మంత్రి పేషీ కనుసన్నల్లోనే తెరవెనుక భారీ రాజకీయ లాబీయింగ్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రిటైర్మెంట్‌కు 6 నెలలున్న గిరిజన అధికారిపై అక్కసు**

ఈ బదిలీల పర్వంలో అత్యంత దారుణమైన అంశం ఏమిటంటే.. రంగారెడ్డి జోన్ సీజీఎంగా నిబద్ధతతో పనిచేస్తున్న గిరిజన అధికారి పాండ్యా నాయక్‌ను అకారణంగా అక్కడి నుంచి బదిలీ చేయడమే. సంస్థలో సౌమ్యుడిగా, సమర్థుడిగా గుర్తింపు పొందిన పాండ్యా నాయక్ పదవీ విరమణకు కేవలం ఆరు నెలల గడువు మాత్రమే ఉంది. విద్యుత్ బోర్డు సర్వీస్ నిబంధనల ప్రకారం ఏ అధికారికైనా రిటైర్మెంట్‌కు ఏడాది లోపు సమయం ఉంటే వారిని సాధారణ బదిలీల సమయంలోనూ కదల్చకూడదు, ఉన్నచోటే గౌరవప్రదంగా పదవీ విరమణ పొందే అవకాశం కల్పించాలి. అలాంటిది ఎలాంటి మచ్చ లేని సీనియర్ గిరిజన సీజీఎంను పక్కకు నెట్టి, గత నెల 31న సికింద్రాబాద్ ఎస్ఈ నుంచి సీజీఎంగా పదోన్నతి పొందిన ఎల్. గోపయ్య అనే అధికారిని రంగారెడ్డి జోన్ సీజీఎంగా నియమించడం వెనుక సీల్డ్ కవర్ పైరవీలే కారణమన్న చర్చ ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది.

మిగతా 2వ పేజీలో..

## పదవి ఉన్నా లేకపోయినా గౌరవం ఉంది

- ప్లానింగ్ కమిషన్ పదవిపై షోకులేదు
- 'టిల్ ఫర్దర్ ఆర్డర్స్' పేరుతో పదవి ఇచ్చారు
- సీఎం రేవంత్‌ను కలిసేందుకు ప్రయత్నించలేదు
- గతంలోనే ప్రోటోకాల్ సదుపాయాలు వదులుకున్నా
- పదవి తొలగింపుపై మౌనం



2

## నా బర్త్ రఫ్‌కు కారణం ముఖ్యమంత్రే!

- అధిష్ఠానానికి ఆ ఉద్దేశం లేదు
- ఉరితీసేవారికైనా చివరిమాట చెప్పుకునే అవకాశమిస్తారు
- నాకా అవకాశం కూడా ఇవ్వలేదు
- కొండా సురేఖ

**తెలంగాణ, సెప్టెంబర్ 3**

తనను బర్త్ రఫ్ చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదలే కారణమని అధిష్టానానికి ఏమాత్రం ఇష్టం లేకపోయినా తాను రాజీనామా చేస్తానని అధిష్టానాన్ని బ్లాక్‌యిల్ చేశాడని రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ విరుచుకుపడ్డారు. మరణ శిక్ష విధించిన వారికైనా చివరి

మిగతా 2వ పేజీలో..



## కాంగ్రెస్ పాలనలో కాల్వల్లో నీళ్లు పారట్లే

- ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగ
- కేసీఆర్ హయాంలో 85% పూర్తయిన టన్నెల్
- మిగిలిన 300 మీటర్లు తవ్వలేని చేతకాని ప్రభుత్వం

2



3

## స్తంభమెక్కిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

- భద్రతా ప్రమాణాలను పరిశీలించి ఆశ్చర్యపరిచిన ఐఏఎస్ అధికారి
- సేఫ్టీ విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టీకరణ
- భద్రతా విధానాలు, పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా పరిశీలన

## రేవంత్ రెడ్డిని శపిస్తున్నా

- నా తల్లికి తీవ్ర అన్యాయం జరిగింది
- సురేఖ కూతురు సుష్మిత ఆవేదన
- పరకాల నియోజకవర్గంలో పోటీకి రేవంతుకు సవాల్

3



## మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి



- కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి
- బీజేపీకి మంత్రి పొన్నం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**

రాష్ట్రంలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2వ పేజీలో..




## భూ యజమానికి చట్టబద్ధ హక్కులు కల్పించడమే లక్ష్యం

- భూ రీ సర్వేకు హాజరు కాని సర్వేయర్లకు నోటీసులు ఇవ్వాలి
- సబ్ రిజిస్ట్రార్లు, తహసీల్దార్ల పనితీరు మారాలి
- అన్ని జిల్లాల్లో జనగామ యాప్ అమలు చేయాలి
- భద్రాద్రి ఐడీవోసీ సమీక్షలో మంత్రి పొంగులేటి

3

## రేవంత్ రెడ్డికి నా మద్దతు.. కాంగ్రెస్‌కు కాదు

- రూ.620 కోట్లతో సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్
- బీఆర్ఎస్ హయాంలో పనులు నిలిచిపోయాయి

3

## రైతన్నల కోసం పాదయాత్ర చేస్తా

### కేటీఆర్

- సెప్టెంబర్ 14 లోపు సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల షెడ్యూల్ ఇవ్వాలి
- లేకుంటే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర
- 2003లో కేసీఆర్ పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం

8



# పదవి ఉన్నా లేకపోయినా గౌరవం ఉంది



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

తెలంగాణ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి తొలగించిన నేపథ్యంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు పదవిపై ఎలాంటి షోకులేదని స్పష్టం చేశారు. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవిని 'టిల్ ఫర్దర్ ఆర్డర్స్' పేరుతో ఇచ్చారని, ఆ ఉత్తర్వులు గురువారమే వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడానికి తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. పదవి ఉన్నా లేకపోయినా తనకు గౌరవం ఉందని చెప్పారు.

**ప్రోటోకాల్ సదుపాయాలు వదులుకున్నా**

గతంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే ప్రోటోకాల్ సదుపాయాలను తాను వదులుకున్నానని చిన్నారెడ్డి గుర్తుచేశారు. పదవులు తనకు కొత్త కాదని, వాటిపై ప్రత్యేక ఆసక్తి లేదన్న సంకేతాలు ఇచ్చారు.

**వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన చిన్నారెడ్డి**

పదవి నుంచి తొలగించిన వెంటనే చిన్నారెడ్డి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన అనుచరులు, మీడియా ప్రతినిధులతో మాట్లాడేందుకు ఆయన నిరాకరించారు. ప్రస్తుత పరిణామాలపై మరింతగా స్పందించకుండా మౌనం పాటించారు.

# రేవంత్ రెడ్డిని శపిస్తున్నా

**వరంగల్, సెప్టెంబర్ 3:**

రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం రేపింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుష్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నా" అని వ్యాఖ్యానించారు. "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పాలనలో రైతు వినాశనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**

బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్‌పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల వినాశనం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే రైతు వికాసం దిశగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు. రైతుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ నాయకులకు సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. హామీ ఇచ్చిన విధంగానే రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తూ 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.20,616.89 కోట్లు జమ చేశామని మంత్రి తెలిపారు. సాంకేతిక లోపాలున్న ఖాతాలను కూడా సరిచేసి మరో రూ.2,747.67 కోట్లు రుణ మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.36,000 కోట్ల రైతుభరోసా నిధులను అందించిందని, ఇటీవలే కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో స్థూల సాగుభూమి 5 శాతం పెరిగి 220.77 లక్షల ఎకరాలకు చేరిందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా 236.87 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగనుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయని పంటలను సైతం రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుందని, రూ.6,000 కోట్లతో మొక్కజొన్న, రూ.2,000 కోట్లతో జొన్నలను మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ విజయవంతమవ్వడంతో దాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం 'ఫెర్టిలైజర్ ఫెయిర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ముందుగా తమ పదేళ్ల రైతు వ్యతిరేక పాలనపై ప్రజలు వేసిన చార్జ్‌షీట్‌కు సమాధానం చెప్పాలన్నారు. గతంలో యూరియా కోసం క్యూలలో నిలబెట్టి, వాయిదాల పద్ధతిలో రుణమాఫీ చేసి రైతులపై వేల కోట్ల వడ్డీ భారం మోపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని ఎద్దేవా చేశారు. నిలిచిపోయిన 19 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి రూ.917.30 కోట్లు మంజూరు చేయించామని, ఆయిల్‌పామ్ సాగులో 58.5 శాతం వృద్ధి సాధించామని మంత్రి తుమ్మల వివరించారు.

# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

**మొదటిపేజీ తరువాయి**



ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాక ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఇక్కడి బీజేపీ నేతలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆరఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇక్కడి బీజేపీ నేతలు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం సూచించారు.

# టీజీఎస్పీడీసీఎల్‌లో సీల్డ్ కవర్ బదిలీలు!

- రాష్ట్రంలో మళ్లీ పరాయి పాలన పెత్తనమా అని ఉద్యోగులు అసహనం
- మంత్రి పేషీ కనుసన్నల్లోనే బదిలీల దందా
- ఇంజనీరింగ్ వర్గాల్లో బహిరంగ చర్చ

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోనే అత్యంత ఖరీదైన, ఆదాయ వనరుగా పేరుగాంచిన ఇబ్రహీంబాగ్ ఏడీఈ పోస్టింగ్ విషయంలోనూ నిబంధనలు గాలికొదిలేశారు. గతంలో ఇక్కడికి వచ్చిన ఓ అధికారి అక్షరాలా డెబ్బై లక్షల రూపాయలు చెల్లించాడంటూ కథనాలు వచ్చి, విచారణ అనంతరం ఆయనను ఒక్కరోజులోనే తిరిగి వెనక్కి పంపిన చరిత్ర ఉంది. ఆ తరవాత ఒక అధికారికి పోస్టింగ్ ఇచ్చినా అయన కూడా దీర్ఘకాలిక సెలవులో వెళ్ళాడు.అప్పటినుంచి ఇన్‌ఛార్జ్‌తో నెట్టుకొస్తున్న ఈ ఖాళీ ఏడీఈ పోస్టు కోసం పలువురు తెలంగాణ ప్రాంత ఇంజనీరింగ్ అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. ఐదేళ్లుగా ఎలాంటి ప్రాధాన్యత లేని నాన్ ఫోకల్ పోస్టుల్లో మగ్గిపోతున్న తమకు అవకాశం ఇవ్వాలని మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. తీరా చూస్తే, అప్పటికే వికారాబాద్ ఆపరేషనల్ ఏడీఈగా పని చేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారికే విద్యుత్ మంత్రి పేషీ సిఫారసుతో ఇబ్రహీంబాగ్ పోస్టును కట్టబెట్టడం విద్యుత్ ఇంజనీర్లను విస్మయానికి గురిచేసింది.

**తెలంగాణ గడ్డపై మళ్లీ ఆంధ్ర అధికారుల లాబీయింగ్**

నీళ్లు, నిధులు, నియామకాల కోసం స్వరాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో.. విద్యుత్ శాఖలో మళ్లీ ఆంధ్ర అధికారుల ఆధిపత్యమే కొనసాగుతుండటంపై తెలంగాణ ఉద్యోగులు రగిలిపోతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఏళ్ల తరబడి బదిలీలు లేక స్థానిక అధికారులు ఇబ్బందులు పడుతుంటే ఉన్నతాధికారులు కనికరించడం లేదు. ప్రస్తుతం బోయిన్‌పల్లి డీఈఈగా ఉన్న అధికారి రెండేళ్ల వ్యవధిలోనే భువనగిరి నుంచి రాజేంద్రనగర్, ఆపై బోయిన్‌పల్లికి మార్చడం విమర్శలకు దారితీయగా, ఇటీవల చందానగర్ ఏడీఈ స్థానాన్ని కూడా ఆంధ్ర ప్రాంత అధికారితోనే భర్తీ చేశారు. పదోన్నతులు, సాధారణ బదిలీలు ఏవైనా సరే.. నాన్‌ఫోకల్ పోస్టులు స్థానిక తెలంగాణ అధికారులకు, కాసుల వర్షం కురిపించే ఫోకల్ స్థానాలు మాత్రం ఆంధ్ర లాబీయింగ్ నేతలకే దక్కుతున్నాయన్న విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి.

**సీల్డ్ కవర్ పైరవీకారులకు అవినీతి రక్షా కవచం**

టీజీఎస్పీడీసీఎల్‌లో సీల్డ్ కవర్ ద్వారా కీలక పోస్టులు దక్కించుకున్న అధికారులపై ఎలాంటి అవినీతి ఆరోపణలు వచ్చినా, విచారణలు జరిగినా చర్యలు ఉండవన్న భావన బలపడుతోంది. కీసర, సంగారెడ్డి డివిజన్లలో అధికారుల భారీ అవినీతికి సంబంధించి పత్రికల్లో వార్తలు వచ్చి, విజిలెన్స్ అధికారిక నివేదికలు ఆధారాలతో సహా సమర్పించినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోలేకపోయారు. ఉన్నత స్థాయి నుంచి వచ్చిన సిఫారసులే వారికి రక్షా కవచంగా మారాయని ప్రచారం జరుగుతోంది. దీంతో మెరిట్, సీనియారిటీ ఆధారంగా దరఖాస్తులు చేసుకునే బదులు, సీల్డ్ కవర్లలో పేర్లు చేర్పించుకుంటే ఎంతటి అవినీతికి పాల్పడినా ప్రశ్నించే నాథుడు ఉండడనే ధీమా అధికారుల్లో నెలకొంది.

**పారదర్శకతకు తిలోదకాలు.. సర్కారుకు చెడ్డపేరు**

ప్రజా పాలన సాగిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వంలో, విద్యుత్ శాఖలో ఇలాంటి పారదర్శకత లేని 'సీల్డ్ కవర్ బదిలీలు' జరగడం యావత్ ఉద్యోగ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తోంది. పదవీ విరమణకు చేరువైన గిరిజన అధికారిని వేధించడం, అర్హులైన తెలంగాణ స్థానిక ఇంజనీర్లను విస్మరించి లాబీయింగ్ చేసే వారికే పెద్దపీట వేయడంపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, యాజమాన్యం తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన రంగారెడ్డి సీజీఎం, ఇబ్రహీంబాగ్ ఏడీఈ సహా పలు వివాదాస్పద బదిలీ ఉత్తర్వులను సమీక్షించాలని, పారదర్శక పద్ధతిలో అర్హులైన స్థానిక అధికారులకు న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# నా బర్త్ రఫ్‌కు కారణం ముఖ్యమంత్రే!

**మొదటిపేజీ తరువాయి**



మాట చెప్పే అవకాశమిస్తారని, తన విషయంలో అలాంటి అవకాశాన్నికూడా అధిష్టానం ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రితోపాటు ఇతర మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు ఒకేచోట ఉన్నప్పటికీ తనను పిలిచి కూర్చోబెట్టి కనీసంగా మాట్లాడకపోవడాన్ని కూడా ఆమె తప్పుపట్టారు. ఇప్పటికీ తనను ఏ కారణంతో మంత్రిపదవినుండి బర్తరఫ్ చేశారన్నది అర్థం కావటం లేదన్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రిని తాను ఒక్క మాటకూడా అనకున్నా షోకాజ్ నోటీసు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఢిల్లీలో రెండు రోజులపాటు కాంగ్రెస్ అధిష్టానానికి తన బాధలు చెప్పుకున్న సురేఖ నిరాశతో వెనుతిరిగారు. ఢిల్లీ పరిణామాలపై ఆమె గురువారం వరంగల్‌లోని తన స్వగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తనను మంత్రి వర్గంనుండి బహిష్కరించినట్లు వస్తున్న వార్తలపై తీవ్రంగా స్పందించారు. తనను బహిష్కరించినట్లు వైరల్ అవుతున్న లేఖలో ఎవరు, ఎవరికి రాసారన్న విషయం స్పష్టంగా లేదన్నారు. ఒక తెల్ల కాగితంపైన అయిదారు లైన్లు మాత్రమే ఉన్నాయన్నారు. అయితే తనతోపాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కూడా బలి చేయడం సమంజసంకాదన్నారు. తనను తొలగించే క్రమంలో మరో ముగ్గురు మహిళలకు పదవులు కల్పించడంపైన స్పందిస్తూ తాను, తన భర్త సామాజిక వర్గానికి సంబంధించిన వారికి పదవులుక ల్పించడంద్వారా కాంపెన్‌సేట్ చేయాలని ప్రభుత్వం వేసిన ఎత్తుగడగా ఆమె పేర్కొన్నారు. తన కూతురు చేసిన వ్యాఖ్యలను తనకు ఆపాదిస్తూ తనపై వేటు వేయడాన్ని సవాల్ చేస్తూ అదే నిజమైతే అంతకు ముందు పార్టీని తూలనాడిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సురేఖ ప్రశ్నించారు. క్రమశిక్షణ కమిటికి సారథ్యం వహిస్తున్న మల్లు రవి గతంలో కాంగ్రెస్‌ను తిట్టినవారేనన్నారు. జయపాల్‌రెడ్డి, రోశయ్యలు కూడా పార్టీపై కామెంట్ చేసినవారేనన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రూ50 కోట్లు ఇచ్చి రేవంత్‌రెడ్డి ఆ పదవి తెచ్చుకున్నాడన్న జగ్గారెడ్డి లాంటి వారిపైనా తీసుకోని చర్యలు కేవలం తనపైనే ఎందుకు చేపట్టినట్లని ఆమె నిలదీస్తున్నారు. పార్టీని గెలిపించుకునేందుకు తమ కాళ్ళు మొక్కి తమ జీపుల్లో ఎక్కినవారుకూడా తమను విమర్శించేవారైనారని కడిగిపారేశారు. ఈ సందర్భంగా తన కార్యాలయానికి సంబంధించిన సుమంత్‌పై తప్పుడు కేసులు పెట్టిన విధానంపైన కూడా ఆమె స్పందించారు. ఎవరైతే డబ్బులు వసూలు చేసుకున్నారో వారే కేసు పెట్టారని, తమ మనషులను కావాలని ఇలానే ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ సుమంత్‌పై పెట్టిన కేసును వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

**సీఎం నిర్ణయాలతో పార్టీలో ఎవరూ సంతోషంగా లేరు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న సొంత నిర్ణయాలతో పార్టీలో ఎవరూ సంతోషంగా లేరన్నారు సురేఖ. మంత్రులు కూడా పాలనలో ఇబ్బందులకు గురవుతున్నారని, ఎవరూ నోరు తెరిచి చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. సంతోషంగాలేని మంత్రులు బయటికి వచ్చి తమ బాధలను చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే ప్రజల సమస్యలను వినడానికి వారికి సమయం లేదు. ప్రజలిచ్చే పిటీషన్ తీసుకునే వారుండరు. ఒక వేళ తీసుకున్నా అది ఎటు పోతుందో తెలియని పరిస్థితి. ఎదుటివారివైపు ఒక వేలెత్తి చూపితే నాలుగు వేళ్ళు మనవైపు చూపుతాయన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రభుత్వం తాను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నదన్నారు. ప్రజలు వ్యతిరేకించక ముందే వారికిచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి హితవు పలికారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగడం, పార్టీకి, శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసే విషయంలో ఆమె స్పష్టత ఇవ్వలేదు.

# కాంగ్రెస్ పాలనలో కాల్వల్లో నీళ్లు పారట్లే

**నర్సాపూర్, సెప్టెంబర్ 3 :**



తెలంగాణను సస్యశ్యామలం చేసిన కేసీఆర్ పాలన ఎక్కడ.. కాల్వల్లో నీళ్లు పారక తుమ్మ చెట్లు మొలుస్తున్న కాంగ్రెస్ పాలన ఎక్కడ అని బీఆరఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిలిచిపోయిన మల్లన్న సాగర్, కాళేశ్వరం కాల్వ పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన గురువారం పరిశీలించారు. నర్సాపూర్ నియోజకవర్గం రెడ్డిపల్లి వద్ద ఆగిపోయిన కాల్వల్లో మొలిచిన తుమ్మ చెట్ల వద్ద నిలబడి ప్రభుత్వ చేతకానితనాన్ని ఎండగడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాజెక్టులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్, ఆందోల్, సంగారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని ప్యాకేజీ 18, 19 కింద కేసీఆర్ అద్భుతమైన ప్రణాళిక చేశారని, ఇక్కడినుంచి చిన్న లిఫ్ట్ ద్వారా సింగూరులో గోదావరి నీళ్లు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది ఆయన సంకల్పమని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక పనులన్నీ పడావు పెట్టారని విమర్శించారు. బీఆరఎస్ హయాంలోనే మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్ వచ్చే 18 కి.మీ టన్నెల్ పనుల్లో 85 శాతం పూర్తయ్యాయని, మిగిలిన కేవలం 300 మీటర్ల పని చేస్తే ఈ కెనాల్ ద్వారా నీళ్లు హల్దీ వాగులో పడి నిజాం సాగర్ వరకు గోదావరి జలాలు పరుగులు పెట్టేవని చెప్పారు. అటు నిజామాబాద్, ఇటు మెదక్ జిల్లాల రైతులకు మేలు జరిగేదని, కానీ అలా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. మొన్న సంగారెడ్డికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సలహాలు ఇచ్చారే తప్ప ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టుల ఊసెత్తలేదని మండిపడ్డారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ దుకాణం బంద్ చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. మెదక్ జిల్లా అంటే మీకు ఎందుకంత చిన్న చూపు.. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ కింద ఉన్న పిల్ల కాల్వలు తవ్వడానికి కేవలం రూ.50 కోట్లు ఇస్తే చాలు.. 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి.. ఆ మాత్రం నిధులు ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రికి మనసు రావడం లేదు అని వ్యాఖ్యానించారు. నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గాల్లో ఐదు లక్షల ఎకరాలకు నీరందించే బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను గాలికి వదిలేశారన్నారు. కేసీఆర్ నిధులు మంజూరు చేసిన ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారు.. దుబ్బాకలో 80 శాతం పూర్తయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేసి రైతులను గోస పెడుతున్నారు.. ఎల్‌నినో ప్రభావంతో కరవు పరిస్థితులు వస్తాయని చెబుతున్నా మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోవాలన్న కనీస సోయి ఈ ప్రభుత్వానికి లేదు అని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎండాకాలంలోనూ హల్దీ, మంజీరా వాగుల మీద పదుల సంఖ్యలో చెక్ డ్యామ్‌లు మత్తడి దుంకాయి.. ఇప్పుడు చుక్క నీరు లేక వెలవెలబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందంగా తీర్చిదిద్ది ఇచ్చిన రాష్ట్రాన్ని నడపడం కూడా రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒక్క గజం కాల్వ కూడా తవ్వలేదని, కనీసం రూపాయి నిధులైనా విడుదల చేయలేదని అన్నారు.

**ప్రాజెక్టుల పనులు తక్షణం ప్రారంభించాలి**

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల పనులు తక్షణమే ప్రారంభించాలని, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను వెంటనే పూర్తి చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్, ఆందోల్‌కు నీళ్లు తీసుకొచ్చే కాళేశ్వరం కాల్వ పనులు పూర్తి చేయాలి.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు వెంటనే నిధులు విడుదల చేయాలి అని కోరారు. ఆగిపోయిన కాల్వ పనులకు, వాటిలో మొలిచిన తుమ్మ చెట్లకు సజీవ సాక్ష్యంగా ఇక్కడినుంచే సెల్ఫీ తీసి రేవంత్ రెడ్డికి ట్యాగ్ చేస్తున్నానన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి తక్షణమే ఆగిపోయిన టన్నెల్, కాల్వ పనులను, ప్రాజెక్టులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధం కండి

- సీఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3:**

ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలను త్వరగా అందించేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమేశాల ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశాలపై సంబంధిత శాఖలు తగిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రతి శాఖ తరపున అసెంబ్లీలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రశ్నలకు సమాధానాల తయారీ, సమాచార సేకరణ, సమన్వయం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, విభాగాధిపతులు అవసరమైన సమాచారంతో ముందస్తుగా సిద్ధంగా ఉండాలన్నారు. శాసనసభలో ఏదైనా ప్రశ్నకు సంబంధించి అదనపు సమాచారం అవసరమైన సందర్భంలో వెంటనే సంబంధిత శాఖల నుంచి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో సమాధానం అందించే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్ని అసెంబ్లీ అధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు.

# పాత బస్తీ ఒరిజినల్ సిటీ

**మొదటిపేజీ తరువాయి**

ప్రజా ప్రభుత్వం పూర్తి నిధులను కేటాయిస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్‌కు కేవలం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుందని, నిర్మాణానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు ఇచ్చి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ఇక్కడ ప్రతీ గల్లీ తనకు తెలుసన్నారు. అసదుద్దీన్ అడిగిన ప్రతీ అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ఈ వేదికగా అధికారులను ఆదేశిస్తున్నానన్నారు. నగరంలో పేదల కోసం లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ₹500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ హిందుస్థాన్ కు మద్దతుగా నిలిచి దేశభక్తి చాటుకున్నారని తెలిపారు. రాజకీయ సిద్ధాంతాలు వేరు కావచ్చు.. దేశ భక్తి విషయంలో అందరం ఒక్కటేనని స్పష్టం చేశారు.

**విద్యాభివృద్ధికి రూ.25 కోట్లు**

ఎంఐఎం ఎమ్మెల్యే బలాల కళాశాల అభివృద్ధి కోసం ₹20 కోట్లు అడిగితే తమ ప్రభుత్వం ₹25 కోట్లు మంజూరు చేస్తోందని ప్రకటించారు. ఏడాదిన్నర కాలంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపైనే ఉందన్నారు. విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**మీరాలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి**

నగరంలో దుర్గం చెరువు తరహాలోనే మీరాలం చెరువుపై కూడా 3 కిలోమీటర్ల మేర అధునాతన కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తామని సీఎం ప్రకటించారు.

**మెట్రో రైలు విస్తరణ**

వచ్చే ఎన్నికల నాటికి గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో పనులను పూర్తి చేసి, మెట్రోలోనే వచ్చి ప్రజలను ఓట్లు అడుగుతామని తెలిపారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రోను విస్తరించబోతున్నామని చెప్పారు.

**మత సామరస్యం, సమాజ వికాసం**

హిందూ, ముస్లింలు కలిసికట్టుగా నడిస్తేనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. దేశ భక్తి విషయంలో అందరూ ఒక్కటేనని, ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ దేశానికి మద్దతుగా నిలిచి తన దేశభక్తిని చాటుకున్నారని గుర్తుచేశారు. గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని, ఎన్నికలు ముగిసిన తర్వాత అందరం కలిసికట్టుగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

**మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి**

మూసీ నదిని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీని ప్రోత్సహించడం ద్వారా ఇక్కడి పేద ముస్లింలకు, స్థానికులకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు. అయితే ఈ అభివృద్ధి పనులను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

## స్తంభమెక్కిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ

**తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):**

ఆయనొక ఐఏఎస్ అధికారి, లక్షకు పైగా ఉద్యోగులు పనిచేస్తున్న ఒక సంస్థకు సర్వాధికారి. కానీ నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, తాను బాస్ అనే భావన కనపడనీయకుండా క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పనిచేస్తుంటారు. తాజాగా ఆయన వేసిన ఒక అడుగు అందరినీ ఆశ్చర్యపరిచింది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ జితేష్ వి. పాటిల్ గురువారం 'పల్లె బాట' కార్యక్రమంలో భాగంగా ఆశ్చర్యకర రీతిలో విద్యుత్ స్తంభం ఎక్కి అందరినీ అవాక్కయ్యేలా చేశారు.

చేవెళ్ల సెక్షన్ పరిధిలోని మల్కారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. విద్యుత్ లైన్ల నిర్వహణ, స్తంభాలపై పనులు నిర్వహించే సమయంలో సిబ్బంది అనుసరించాల్సిన భద్రతా విధానాలను ప్రత్యక్షంగా సమీక్షించే ఉద్దేశంతో సీఎండీ గారు స్వయంగా విద్యుత్ స్తంభాన్ని ఎక్కారు. అక్కడ సేఫ్టీ పరికరాల వినియోగం, పని విధానాలు, భద్రతా జాగ్రత్తల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు వినియోగించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సిబ్బంది ప్రాణ భద్రతే తమ సంస్థకు అత్యంత ప్రాధాన్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఐఏఎస్ అధికారినైనా సరే క్షేత్రస్థాయిలోకి వచ్చి స్వయంగా ఇలాంటి పరిశీలన చేయడం విద్యుత్ సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

## ఎస్ఐఆర్ నోటీసుల హియరింగ్, పరిష్కారం వేగవంతంగా నిర్వహించాలి

**మేడ్చల్, సెప్టెంబర్ 3 :**

ఈవీఎం, ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్(వీవీప్యాట్) భద్రపరిచిన గోదామును వివిధ పార్టీల ప్రతినిధులు, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) సి.సుదర్శన్ రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎసఐఆర్) నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం నర్సిశీపల్లి, కీసర మండలం, మునీరాబాద్, మేడ్చల్ మండలం దొమ్మర పోచంపల్లి, దుండిగల్ మండలం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎసఐఆర్ హియరింగ్ ప్రక్రియను సీఈవో, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ధారించిన ధ్రువీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎసఐఆర్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలను, సూపర్‌వైజర్లను, బీఎల్‌వోలను సీఈవో ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు, ఓటర కార్డులో ఉన్న వ్యత్యాసాల కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధ్రువీకరణను పకడ్బందీగా చేపట్టాలని, నోటీసు అందిన ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి అవసరమైన ఆధారాలను ధ్రువీకరించాకనే తదుపరి చర్యలు చేపట్టా లని సూచించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గడువులోగా ప్రక్రియ పూర్తికి తగినంత సిబ్బందిని నియమించి రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## భూ యజమానికి చట్టబద్ధ హక్కులు కల్పించడమే లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3 :**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతోపాటు ప్రతి భూయజమానికి చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని రెవెన్యూ, భూ రీసర్వే, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై గురువారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీఎల్ఏ డి.ఎస్. లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లతో కలిసి నిర్వహించిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ధరణి స్థానంలో 'భూ భారతి' చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అధికారాలను కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్ల స్థాయికి వికేంద్రీకరించి సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేకు హాజరుకాకుండా ప్రైవేట్ సర్వేలకే ప్రాధాన్యమిచ్చే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తక్షణమే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. సబ్ రిజిస్ట్రార్లు, తహసీల్దార్ల పనితీరుపై వస్తున్న వార్తలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారులు తమ వైఖరిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లేదా లబ్ధిదారుల ఎంపికలో ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లు తేలితే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సంక్షేమ ఫలాలను త్వరితగతిన అందించాలని పిలుపునిచ్చారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం**

మొదటి విడత ఎల్ 1 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, పనులు ప్రారంభం కాని వాటిని రెండో విడత జాబితాలోకి మార్చాలని సూచించారు. లబ్ధిదారులకు వెసులుబాటుగా రవాణాతో కలిపి సిమెంట్ బస్తా రూ.230 లకే అందిస్తున్నట్లు వెల్లడించారు.

**అటవీ – రెవెన్యూ సరిహద్దు వివాదాల పరిష్కారం**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ, రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను శాస్త్రీయ పద్ధతుల్లో కొలతలు వేసి శాశ్వతంగా పరిష్కరించాలని కలెక్టర్లు, ఫారెస్ట్ అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. పోడు రైతులకు ఉచిత విద్యుత్, బోర్ల మంజూరులో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 'జనగామ యాప్' అమలు**

భూ సంబంధిత ప్రక్రియల్లో జనగామ కలెక్టర్ రూపొందించిన ప్రత్యేక యాప్ సత్ఫలితాలు ఇస్తోందని మంత్రి చెప్పారు. దీనిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు సూచించారు.

## రేవంత్ రెడ్డికి నా మద్దతు.. కాంగ్రెస్‌కు కాదు

- **రూ.620 కోట్లతో సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్**
- **పాతబస్తీ ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం**
- **బీఆర్ఎస్ హయాంలో పనులు నిలిచిపోయాయి**
- **రేవంత్ రెడ్డి నిధులు కేటాయించి పూర్తి చేశారు**
- **జేబీఎస్–ఫలక్‌నూమా మెట్రోపై ఓవైసీ ధీమా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

హైదరాబాద్‌లో నల్లగొండ ఎక్స్ రోడ్ నుంచి సంతోష్‌నగర్ ఓవైసీ జంక్షన్ వరకు రూ.620 కోట్లతో నిర్మించిన సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో సంతోష్‌నగర్, డీఆర్‌డీవో మార్గాల్లో ప్రయాణించే పాతబస్తీ ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని అన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో నిధులు ఇవ్వలేదు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయలేదని అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని పలుమార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. కాంట్రాక్టర్‌ను పనులు నిలిపివేసి మరోచోటకు వెళ్లాలని చెప్పిన పరిస్థితి కూడా ఉందని తెలిపారు.

**రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**

రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.620 కోట్లు కేటాయించి పనులను వేగంగా పూర్తి చేయించారని ఓవైసీ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**ఫలక్‌నూమా మెట్రో పూర్తి చేస్తారు**

జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి ఫలక్‌నూమా వరకు మెట్రో విస్తరణ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తి చేస్తారన్న విశ్వాసాన్ని అసదుద్దీన్ వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సీఎం కాకముందే ఫలక్‌నూమా ప్రజలకు హామీ ఇచ్చారని, సీఎం అయ్యాక తనతో కలిసి మెట్రో రైలులో ఫలక్‌నూమాకు ప్రయాణిస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఆ హామీని రేవంత్‌రెడ్డి తప్పకుండా నెరవేరుస్తారని అన్నారు.



**రేవంత్‌కు మద్దతు.. కాంగ్రెస్‌కు కాదు**

కార్యక్రమంలో ఉన్న కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి అసదుద్దీన్ ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రేవంత్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి కాదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్, తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. సీఎం తన సొంత శైలిలో పాలనను కొనసాగిస్తూ అభివృద్ధిలో తెలంగాణను దేశంలో ప్రత్యేకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.

## రెండు రోజులపాటు కొడంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్ర, శనివారాలు రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మద్దూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను తనిఖీ చేయనున్నారు. మధ్యాహ్నం 3.20 గంటలకు దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాడ్‌లో నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను, సాయంత్రం 4 గంటలకు దౌల్తాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను పరిశీలిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించనున్న సీఎం అక్కడే నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన కొడంగల్‌లోని నివాసానికి చేరుకుని అక్కడే బస చేయనున్నారు.

## ప్రజలకు సీఎం శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని అన్నారు. శ్రీకృష్ణుడి తత్వాన్ని అర్థం చేసుకుని, ఆయన బోధనలను ఆచరిస్తే జీవితంలో ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

## భద్రాద్రికి త్వరలో రైలు కూత !

- **పాండురంగాపురం – సాకేతపురి పనులకు మోక్షం**
- **ఆధ్యాత్మిక, పారిశ్రామిక ప్రగతికి సరికొత్త మార్గం**
- **మంత్రి తుమ్మల విజ్ఞప్తికి కేంద్రం ఓకే**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3 :**

జిల్లా అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం-మల్కనగిరి రైల్వే లైన్ కు మరోసారి కదలిక వచ్చింది. వివిధ కారణాలతో పూర్తి ప్రాజెక్టు ఆలస్యమవుతున్న నేపథ్యంలో... ప్రస్తుత దశలో పాండురంగాపురం నుంచి మధ్యలోని సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ. రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి, ఈ మార్గం లో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూర్తి ప్రాజెక్టుకు పలు అవరోధాలు**

రైల్వే మంత్రితో జరిగిన చర్చలో పాండురంగాపురం మల్కనగిరి లైన్ ప్రస్తుత పరిస్థితిని మంత్రి తుమ్మల వివరించారు. గతంలో రైల్వే మంత్రులుగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్, మమతా బెనర్జీ, సురేశ్ ప్రభు, పీయూష్ గోయల్ హయాంలోనూ ఈ రైల్వే లైన్ ప్రతిపాదనకు అనుకూలత లభించినప్పటికీ వివిధ కారణాలతో పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని తెలిపారు. భూసేకరణ, అటవీ అనుమతులు, గోదావరి వంతెనతోపాటు ఇతర రైల్వే వంతెనల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు పూర్తి ప్రాజెక్టుకు ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిష్కరించి పాండురంగాపురం మల్కనగిరి పూర్తి రైల్వే లైన్ నిర్మించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**సాకేతపురి వరకు ముందుగా పనులు**

పాండురంగాపురం నుంచి సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ మేర లైన్ నిర్మాణానికి పెద్దగా అవరోధాలు లేనందున ఈ దశలో ఆ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి తుమ్మల కోరారు. పాండురంగాపురంసాకేతపురి మధ్య రైల్వే లైను అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి తెలిపారు.

**భక్తులకు మరింత చేరువలో భద్రాచలం**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఈ రైల్వే మార్గం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. సాకేతపురి వరకు రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భద్రాచలం ప్రాంతానికి రాకపో కలు సులభతరం కానున్నాయి. రైల్వే కనెక్టివిటీతో భద్రాచలంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉంది. భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలు విస్తరించడంతోపాటు భక్తులు, పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**పారిశ్రామిక రంగానికి రవాణా బలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక రంగానికి కూడా రైల్వే కనెక్టివిటీ కీలకంగా మారనుంది. సింగరేణి, బీపీఎల్, వాటర్ ప్లాంట్లు, కేటీపీఎస్ తదితర పరిశ్రమలకు ముడిసరకు, ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం కానుంది. రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో పెట్టుబడులు ఆకర్షించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది.


# సాగర్ నీటిని విడుదల చేయాలి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 3:**

నాగార్జునసాగర్ నుంచి సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో రైతు ధర్నా నిర్వహించారు. NSP గ్రౌండ్‌లో జరిగిన ఈ ఆందోళనలో కేటీఆర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమై వెయ్యి రోజులు అవుతున్నా రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేసిందని, అయినప్పటికీ రైతులు తరలివచ్చి మద్దతుగా నిలిచారని అన్నారు.

**రైతు డిక్లరేషన్‌ను గాలికి వదిలేశారు**

బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా నిలిచిందని కేటీఆర్ అన్నారు. ఆ సమయంలో రైతులు ధీమాగా బతికారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, రైతుబంధు, రైతుబీమా పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.



**మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు**

ఎన్నికల సమయంలో కేసీఆర్ చెప్పిన విషయాలే ఇప్పుడు నిజమవుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేసిన పాపానికి రైతులకు మూడుసార్లు రైతుబంధు నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ కూడా సంపూర్ణంగా జరగలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని గల్లా పట్టి అడుగుతామని, నిలదీస్తామని స్పష్టం చేశారు.

**మంత్రులు విఫలమయ్యారు**

సాగునీటి విడుదల విషయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఇద్దరు మంత్రులు ఉమ్మడి జిల్లాకు శనిలా దాపురించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో శ్రీశైలం నీటిమట్టం 875 అడుగులకు చేరగానే సాగర్‌కు నీటిని విడుదల చేయించామని గుర్తుచేశారు.

**సాగర్‌లో నీళ్లున్నా విడుదల చేయరా?**

ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు సరిపడా నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఎడమ కాలువ ఆయకట్టు రైతులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఎడమ కాలువ ఆయకట్టు ప్రజలపై ప్రభుత్వం పగబట్టినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

**వెలిగొండకు నీళ్ల తరలింపు**

మిగులు జలాల ఆధారంగా వెలిగొండ ప్రాజెక్టును నిర్మించారని కేటీఆర్ అన్నారు. వెలిగొండ నుంచి నీళ్లు వెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెలిగొండకు నీళ్లు తరలించడం గురుదక్షిణగా మారిందని, సీఎం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**పది రోజుల్లో షెడ్యూల్ ఇవ్వాలి**

ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకోవడానికే సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినాయక చవితిలోగా సాగునీటి విడుదల షెడ్యూల్ ఇవ్వకపోతే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. పది రోజుల్లోగా షెడ్యూల్ రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# ఆపరేషన్ 'కాంగ్రెస్ బాకీ'..






- **వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన**

**రామచంద్రపురం, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రపురం 268 డివిజన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రజలకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీనియర్ నాయకుడు పరమేశ్ యాదవ్ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసన కార్యక్రమాల ద్వారా ఎండగడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పెద్ద రాజు, శ్రీకాంత్‌రెడ్డి, బల్ల నర్సింగ్‌రావు, తొంట నర్సింహ, కావలి శ్రీరాములు, రవి, నాగరాజు, జైపాల్, రాములు యాదవ్, బుల్ల అశోక్, దశరథ్, అక్బర్, లక్ష్మీనారాయణ, యశ్వంత్, గడ్డం మల్లేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



- **హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

**జిన్నారం సెప్టెంబర్ 03 సిరి న్యూస్**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని దువ్వగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణానికి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ సురేందర్ గౌడ్, పెండల మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓలకు షోకాజ్‌లు ఇస్తారా?

- **ఉపసంహరించుకోకుంటే డీఈఓ ఆఫీసు ముట్టడిస్తాం**
- **జిల్లా పీఆర్‌టీయు అధ్యక్ష,కార్యదర్శులు మాణయ్య, ప్రభు**

**జోగిపేట,సెప్టెంబర్ 03(సిరి న్యూస్):**



సంగారెడ్డి జిల్లాలోని ఇంచార్జి మండల విద్యాధికారులకు జిల్లా విద్యాధికారి షోకాజ్ నోటీసులు ఇవ్వడం గర్హనీయంమని, ఏకపక్ష చర్యలను డిఇఓ వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా పీఆర్‌టీయు అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల మాణయ్య, ఆకుల ప్రభు, జిల్లా గౌరవ అధ్యక్షుడు తులసీరాం రాథోడ్‌లు డిమాండ్ చేసారు. గురువారం జోగిపేటలో ఒక ప్రకటనను విడుదల చేస్తూ నారాయణఖేడ్, మనూర్, నాగలిగిద్ద మండలాల ఇంచార్జి మండల విద్యాధికారులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను జిల్లా విద్యాధికారి తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పీఆర్‌టీయు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి డిఇఓ కార్యాలయ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ గుర్తింపు పొంది, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కలిగి ఉన్న పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘం నారాయణఖేడ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన నారాయణఖేడ్, మనూర్, నాగలిగిద్ద మండలాల ఇంచార్జి మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా అభ్యంతరం తెలుపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే సర్వసభ్య సమావేశాలు, సమావేశాలు, మహాసభలకు ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ స్థాయిల్లోని ప్రముఖులను ఆహ్వానించడం అనేది సాధారణంగా జరుగుతున్న ప్రజాస్వామ్య సంప్రదాయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు అధికారులు అతిథులుగా హాజరు కావడాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, కేవలం ఒక సంఘం చేసిన ఫిర్యాదు ఆధారంగా వారిపై వివరణ కోరడం జిల్లా విద్యాధికారి ఏకపక్షంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం సముచితం కాదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. సంఘ కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని తప్పుగా చిత్రీకరించడం ద్వారా అధికారులను ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు చేయడం సరికాదని, ఉపాధ్యాయ సంఘాల కార్యక్రమాల పట్ల అధికారులు వ్యవహరించాల్సింది నిష్పక్షపాతంగా, సమన్యాయంతోనేనని పేర్కొన్నారు. కేవలం వ్యక్తిగత లేదా సంఘపరమైన ఫిర్యాదుల ఆధారంగా అధికారులపై చర్యలకు ఉపక్రమించడం వల్ల ఉద్యోగుల్లో అనవసరమైన భయాందోళనలు నెలకొనే అవకాశం ఉందని తెలిపారు. కేవలం సంఘపరమైన ఫిర్యాదుల ఆధారంగా అధికారులపై అనవసరమైన చర్యలు తీసుకోకుండా, వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల హక్కులు, ఉపాధ్యాయ సంఘాల స్వేచ్ఛ, అధికారుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు.

# డివిజన్ పై స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం అయినా ఈటెల రాజేందర్..



**కొంపల్లి. సెప్టెంబర్.03(సిరి న్యూస్)**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ మరియు డివిజన్ పైస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి. బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, ప్రబారి సేవెల్ల మహేందర్, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి లతో కలిసి పాల్గొన్నాను. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో పార్టీ భవిష్యత్ కార్యచరణ గురించి సూచనలు చేసారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం 22A వ్యతిరేకంగా ఇంద్ర పార్క్ లో జరిగే ధర్నా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర స్థాయి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి డివిజన్ నాయకులు అశోక్, శంకర్ నాయక్. ప్రకాష్ రావు, మహేశ్వర్ రెడ్డి, శేఖర్.అశ్విన్,శివుడు తదితరులు పాల్గొన్నారు..

# మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు బస్సులు మంజూరు

- **త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు.**
- **మెదక్‌ను ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి.**
- **మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.**

**మెదక్ 03 సెప్టెంబర్ (సిరి న్యూస్)**



మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగం,వైద్య విద్య అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సులు మంజూరయ్యాయన్నారు. విద్యార్థులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు వారి విద్యా, ప్రాక్టికల్ శిక్షణకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ బస్సులు ఉపయోగపడనున్నాయని తెలిపారు. మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ ప్రాంతంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యేయయాంమెదక్నర్సింగ్ కాలేజీఅభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవల బలోపేతం తదితర అంశాలపై చర్చించమన్నారు. మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు ఎమ్మెల్యే కృషికి ముఖ్యమైన ఫలితంగా నిలిచిందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన సౌకర్యాలను కల్పించడంపై దృష్టి సారించనున్నారు. మరోవైపు మెదక్ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ప ఈకేంద్రాన్ని త్వరలో ప్రారంభించే దిశగా చర్యలు ర క్షవేనసాగుతున్నాయని వెల్లడించారు. ఇది అందుబాటులోకి వస్తే అత్యవసర, తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ మరిన్ని అభివృద్ధి చర్యలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గీతంలో వైభవంగా ఓనం వేడుకలు..



- **రంగులు, సంస్కృతి, స్నేహభావంతో కేరళ సంప్రదాయాల ప్రదర్శన**

**రామచంద్రపురం(పటాన్ చెరు), సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఓనం వేడుకలను విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా నిర్వహించారు. కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగురంగుల పూల అలంకరణలు, సాంప్రదాయ సంగీతం, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కేరళ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడంతో పాటు, ఓనం సద్యను ఆస్వాదించారు. అనంతరం నిర్వహించిన సాంప్రదాయ 'చెండ మేళం' వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓనం పండుగ కృతజ్ఞత, శ్రేయస్సు, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల సంస్కృతులను గౌరవిస్తూ, విద్యార్థుల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు.




# ప్రజా రక్షణే ధ్యేయంగా వెయ్యి రోజుల ప్రస్థానం






- **అమీన్పూర్ కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం**

**అమీన్ పూర్ సెప్టెంబర్ 03 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం అమీన్పూర్లో సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం ర్యాలీగా తరలి వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒకరికొకరు మిఠాయిలు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమిన్ పూర్ లో ఉత్సవ వాతావరణం నెలకొంది అని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యం, గత వెయ్యి రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు మౌలిక వసతుల అభివృద్ధి అమీన్పూర్ ప్రాంతంలో చేపట్టిన సంక్షేమ పథకాలే ఈ సఫలీకృత పాలనకు అద్దం పడుతున్నాయని ఆమె కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత చేరువై వార్డుల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, నరేష్, రవీందర్ ముదిరాజ్ ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన టీయూడబ్ల్యూజే–ఐజేయూ నూతన కార్యవర్గం



- జర్నలిస్టులకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హామీ

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే-ఐజేయూ నూతన కార్యవర్గం గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు పత్తి నర్సింహ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పత్తి నర్సింహ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సంఘం కార్యక్రమాలకు ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జర్నలిస్టులకు, టీయూడబ్ల్యూజే-ఐజేయూకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నియోజకవర్గ సలహాదారులు కాశిపతి, సులేమాన్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొల్లూరులో భారీ గృహ నిర్మాణ ప్రాజెక్ట్..



**రామచంద్రపురం, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

కొల్లూరులో 'జువారీ గంగోత్రి త్రిభుజ' పేరుతో విలాసవంతమైన గృహ నిర్మాణ ప్రాజెక్ట్‌కు గురువారం శ్రీకారం చుట్టారు. జువారీ ఇన్‌ఫ్రావరల్డ్, గంగోత్రి ఇన్‌ఫ్రా ఎడ్జ్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. విశాలమైన గృహ సముదాయంతో పాటు క్లబ్‌హౌస్, ఈత కొలనులు, వ్యాయామశాల, స్పా, మినీ థియేటర్, క్రీడా ప్రాంగణాలు తదితర ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్-టూకు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. నాణ్యతతో పాటు సహజమైన గాలి, వెలుతురు, విశాలమైన బహిరంగ ప్రదేశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా సాంబయ్య

- వెల్దుర్తి పాఠశాల ప్రగతికి చేసిన సేవలకు దక్కిన గుర్తింపు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 03,(సిరి న్యూస్ ):**



వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు సాంబయ్య కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయుడిగా బోధనలో నిబద్ధతను చాటడంతో పాటు, ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి ఈ పురస్కారం దక్కింది. అని సహచర ఉపాధ్యాయులు అలాగే గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గణిత బోధనలో విద్యార్థులకు సరళమైన, సులభమైన పద్ధతులను అవలంబిస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేసిన సాంబయ్య, ప్రధానోపాధ్యాయుడిగా పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ప్రగతి, క్రమశిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉపాధ్యాయుల సమన్వయంతో, గ్రామస్తుల తోడ్పాటుతో పాఠశాలను ప్రగతి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. బోధనలో ప్రతిభ, పరిపాలనలో పట్టు, పాఠశాల అభివృద్ధిపై అంకితభావం ఆయనకు ఈ రాష్ట్రస్థాయి గౌరవాన్ని అందించాయి. సాంబయ్య ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వెల్దుర్తి పాఠశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన సాంబయ్య కు లభించిన ఈ పురస్కారం ఉపాధ్యాయ వృత్తికి, విద్యా రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## గీతా స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**తూప్రాన్ సెప్టెంబర్ 03 సిరి న్యూస్**

తూప్రాన్ గీతా స్కూల్ లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు గోపికా కృష్ణుల వేషధారణలో అలరించారు బాలకృష్ణులు అత్యంత ఉత్సాహంగా ఉట్టికొట్టి ఆకట్టుకున్నారు ప్రిన్సిపాల్ అరుణ వేడుకల విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పి. ఉష కరస్పాండెంట్ పి. రామాంజనేయులు డైరెక్టర్స్ రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్తా భరత్ డాక్టర్ మౌనిక ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రత్యేక సంక్షేమ నిధి.. ఇళ్ల స్థలాల కోసం కృషి

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని టీయూడబ్ల్యూజే-ఐజేయూ నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నర్సింహ తెలిపారు. జర్నలిస్టుల అత్యవసర అవసరాలకు అండగా ఉండేలా ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. గురువారం పటాన్‌చెరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నూతన కార్యవర్గం తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించారు. గతంలో కొందరు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, వివిధ కారణాలతో మరికొందరు అర్హులు నష్టపోయారని నాయకులు పేర్కొన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి చర్చించగా, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారని తెలిపారు.



జర్నలిస్టులకు సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే-ఐజేయూ నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. యూనియన్ల పేరుతో జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను తిప్పికొడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నియోజకవర్గ సలహాదారులు కాశిపతి, సులేమాన్, రామారావు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డితో పాటు జిల్లా, నియోజకవర్గ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజుగౌడ్.

**సదాశివపేట. సెప్టెంబర్ 3. (సిరిన్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు మేరకు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాలతో, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి నాయకత్వంలో కార్యక్రమం చేపట్టారు.
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్‌లపై ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు. పలుచోట్ల బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పట్లూరి నాగరాజుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, కాంగ్రెస్ ఎల్లప్పుడు కూడా ప్రజల సంక్షేమ అభివృద్ధికై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు కోవూరు శంకర్‌గౌడ్, నర్సింలు, షేఢ్జి, దుబాయ్ వాజిద్, అనిత, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రియాంక పవన్, గౌరీదేవి తుల్జారాం, లక్ష్మీప్రియ భరత్, కోఆప్షన్ సభ్యులు రైమత్, వాజిద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, రాయపాటి రమేష్, శ్రీనివాస్, రాష్ట్ర బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్, యూత్ ప్రెసిడెంట్ సజీద్ కాంగ్రెస్ నాయకులు కోడూరు శరత్‌చంద్ర, మొయిజ్ సాబీర్, విజయ్, తుకారం, కమ్మరి శివశంకర్, లక్ష్మన్ రావు, కళ్యాణ్‌రాజ్, బాబు, సోమశేఖర్, ప్రశాంత్‌గౌడ్, కిరణ్, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో రైతులు అధోగతి



- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**టేక్మాల్ సెప్టెంబర్3,(సిరి న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి మోసపూరిత వాగ్దానాలతో పబ్బం గడుపుతుందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. గురువారం నాడు మండల కేంద్రమైన టేక్మాల్ లో రైతు సదస్సు కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం అధోగతి పాలయిందన్నారు. రైతుల సంక్షేమం పెడచెవిన పెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు.రైతులకు సకాలంలో ఎరువులను అందించలేదని ఇదే ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమని ఆయన తెలిపారు. వంద రోజుల్లో ఆరు గారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు వాటిని పూర్తి చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కోపరేటివ్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ చింత స్వప్న, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ సలీం, చింత రవి, గోవింద చారి, కమ్మరి సిద్ధయ్య, సంజీవులు, భాస్కర్,అనిల్, కిషన్,సాయిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పల్లి కంపెనీ లో పనిచేయడానికి వచ్చిన ఐదుగురు గంజాయి నిందితులు అరెస్ట్

**శివంపేట్ సెప్టెంబర్ 3.(సిరి న్యూస్ )**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అలావుద్దీన్, లవకుష్, హన్స్రాజ్, దినేష్, యస్వామికుమార్ అనే ఐదుగురు వ్యక్తులు శభాష్‌పల్లి ప్రాంతంలోని కంపెనీలో పని చేసేందుకు వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వీరిలో అలావుద్దీన్ లవకుష్ ఉత్తరప్రదేశ్ నుండి తమ వెంట సుమారు 100 గ్రాముల గంజాయిని తీసుకువచ్చినట్లు పోలీసుల విచారణ లో గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు తూప్రాన్ పోలీసులు నిన్న వీరిని అదుపులోకి తీసుకుని గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగించగా, గంజాయి వ్యవహారంతో సంబంధం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు హన్స్రాజ్, దినేష్, యస్వామి, కుమార్లను పోలీసులు గుర్తించారు. మొత్తం ఐదుగురిపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, ఎస్ఐ గంగరాజు, ఎస్ఐ యాదగిరి, పోలీసు సిబ్బంది ఇందులో ఉన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కలిగి ఉండటం, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ పోలీసులు హెచ్చరించారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో కీలక అడుగు






- 100 నిఘా యంత్రాలను స్టార్ట్ చేసిన డిసిపి శ్రీనివాస్
- ఒక్క యంత్రం వెయ్యి మంది బలగాలు
- బొల్లారంలో హైటెక్ విప్లవం ప్రారంభించిన డిసిపి శ్రీనివాస్ ఐపిఎస్

**జిన్నారం సెప్టెంబర్ 03 సిరి న్యూస్**

బొల్లారం సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల అదుపు ప్రజల భద్రత లక్ష్యంగా కొత్తగా ఏర్పాటు చేసిన 100 సీసీ కెమెరాల నెట్వర్క్ ను గురువారం శేర్లింగంపల్లి జోన్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ ఐపిఎస్, ఏసీపి శ్రీనివాస్, బొల్లారం సిఐ సుధీర్ కుమార్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.

**ఒక్క కెమెరా వెయ్యి మంది సైన్యం**

ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 1000 మంది పోలీసుల కాపలతో సమానమని నేరాల నియంత్రణలో ఇది అత్యంత శక్తివంతమైన సాంకేతిక ఆయుధమని స్పష్టం చేశారు. నేరస్తులకు గడగడ 24 గంటల ముమ్మర నిఘాతో బొల్లారం ప్రాంతంలో దొంగతనాలు, పోకిరిల ఆగడాలు, అక్రమ కార్యకలాపాలకు, పూర్తిగా చెక్ పడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజా భాగస్వామ్యానికి పిలుపు ప్రతి వ్యాపార సముదాయం కాలనీ అసోసియేషన్ తమ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని సేఫ్ బొల్లారం అని నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆధారాల సేకరణ నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరి తరగతిన గుర్తించడంలోనూ, కోర్టులో నిరూపించడంలోనూ కెమెరా దృశ్యాలు కీలక ఆధారంగా మారుతాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కాజిపల్లి గద్దె నరసింహ, ఇండస్ట్రియల్ అధ్యక్షులు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, ప్రసాద్ రెడ్డి, సతీష్, కొండల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భూములకు 22ఏ సంకెళ్లు!..

- రైతుల భూ హక్కులు కాపాడాలి..
- అర్హత భూములు జాబితా నుంచి తొలగించాలి..
- ప్రభుత్వ తీరుపై రాజ్యాధికార పార్టీ రాంటెంకి ఫైర్..
- పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 (సిరి న్యూస్)**

జిల్లాలో 22ఏ నిషేధిత జాబితా సమస్య మరోసారి రాజకీయ వేడిని రాజేసింది. వేల ఎకరాల భూములు ఏళ్లుగా ఈ జాబితాలో చిక్కుకుపోవడంతో, వాటిపై హక్కులు కలిగిన రైతులు కనీసం అమ్ముకోవడానికి, తనఖా పెట్టడానికి, వారసత్వంగా బదిలీ చేసుకోవడానికి కూడా వీలు లేని దుస్థితిలో మగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన శ్రీనివాస్ రాంటెంకి..**

ప్రజాపాలన నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, ఆచరణలో మాత్రం రైతుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. పేదలకు, రైతులకు మేలు చేయాల్సిన ప్రభుత్వం, 22ఏ నిబంధనల ముసుగులో వారి చెమటోడ్చి సంపాదించుకున్న భూములపైనే ఆంక్షలు విధించడం దుర్మార్గం అని ఆయన తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఇది కేవలం పరిపాలనాపరమైన లోపం మాత్రమే కాదని, రైతు వ్యతిరేక విధానానికి నిదర్శనమని ఆరోపించారు..

**దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా హక్కులు లేని దుస్థితి..**

తరతరాలుగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు, తమ పేరిట పట్టాలు ఉన్నప్పటికీ ఆ భూములను తమ అవసరాలకు వినియోగించుకోలేని దయనీయ స్థితిలో ఉన్నారని రాంటెంకి పేర్కొన్నారు. అనారోగ్యం, కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి తక్షణ అవసరాల కోసం భూమిని అమ్ముకుందామన్నా, తనఖా పెడదామన్నా రిజిస్ట్రేషన్ శాఖ ససేమిరా అంటుండటంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..

**తక్షణ సమీక్ష చేపట్టాలని డిమాండ్..**

ప్రభుత్వం వెంటనే 22ఏ జాబితాను సమగ్రంగా సమీక్షించి, అర్హత ఉన్న భూములను వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, గుడ్డిగా భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్లే ఈ సమస్య జఠిలమైందని విశ్లేషించారు. రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు..

**న్యాయం జరిగే వరకు పోరాటం..**

రైతుల భూ సమస్యపై తమ పోరాటం ఆగదని, న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని శ్రీనివాస్ రాంటెంకి స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఈ అంశంపై మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని, రైతుల గోడు ప్రభుత్వం చెవికి చేరేలా చేస్తామని హెచ్చరించారు. మొత్తంగా ఈ వ్యాఖ్యలతో జిల్లా రాజకీయాల్లో 22ఏ అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.

## ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కార అందుకున్న

# గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణ్

- హైదరాబాద్‌లోని డా. ఎన్టీఆర్ కళాభవన్‌లో ప్రదానోత్సవం
- డా. నందిని సిధారెడ్డి చేతుల మీదుగా 'శ్రీమద్రామాయణం' కావ్యానికి అవార్డు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

ప్రముఖ కవి, తెలంగాణ గవర్నర్ సంయుక్త కార్యదర్శి మరియు సీనియర్ గ్రూప్ 1 అధికారి శశికిరణ్ కొమాండూర్ రచించిన పద్య మహాకావ్యం 'శ్రీమద్రామాయణం' ప్రతిష్ఠాత్మక 2024 సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాన్ని ఘనంగా అందుకుంది. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డా. ఎన్.టి.ఆర్. కళాభవన్‌లో గురువారం ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డా. నందిని సిధారెడ్డి ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి శశికిరణ్ కొమాండూర్‌కు ఈ పురస్కారాన్ని అందజేశారు. పవిత్రమైన రామాయణ ఇతివృత్తాన్ని అత్యంత క్లిష్టమైన పద్య మహాకావ్య రూపంలోకి మలిచి శశికిరణ్ సృష్టించిన ఈ సాహితీ అద్భుతానికి ఈ పురస్కారం లభించడం తెలుగు సాహిత్య రంగంలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. ఇదే వేదికపై రాష్ట్ర నలుమూలల నుంచి ఎంపికైన మరో తొమ్మిది మంది ఉత్తమ రచయితలకు కూడా సాహితీ పురస్కారాలను అందజేసి సత్కరించారు. ప్రభుత్వోద్యోగంలో అత్యున్నత బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మరోవైపు ప్రాచీన పద్య సాహిత్య ప్రక్రియలో మహాకావ్యాన్ని సృజించిన శశికిరణ్ కొమాండూర్ ప్రజ్ఞను పలువురు సాహిత్య ప్రముఖులు అభినందించారు.

# బాయిల్డ్ రైస్ ఇస్తాం.. రా రైస్ ఇవ్వలేం..

- టెస్ట్ మిల్లింగ్‌తో వాస్తవ రికవరీ నిర్ధారించాలి..
- రూ.200 కోట్ల బకాయిలు చెల్లించాలి.
- రైస్ మిల్లర్ల బ్రతుకు ప్రశ్నార్థకంగా మారింది.
- ఇండస్ట్రీ బంద్ అయితే రైతులు రోడ్డు మీదకు వస్తారు.
- సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలు,బంద్‌లు తప్పవు.
- జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టీ. చంద్రపాల్.



**మెదక్ సెప్టెంబర్,03(సిరి న్యూస్)**

ధాన్యం షార్టేజీ, రికవరీపై పరిశీలన జరిపి వాస్తవాలను తేల్చాలని, చేయని తప్పులకు మిల్లర్లపై కేసులు నమోదు చేయకుండా రికవరీపై దృష్టి పెట్టాలని మెదక్ జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు తోడుపునూరి చంద్రపాల్, రా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు ఉట్కూరి వీరేశం డిమాండ్ చేశారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్ల గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.45 సంవత్సరాల క్రితంజరిపిన (ఓటీఆర్)తో ఇవ్వడం కుదరదని ప్రస్తుతం దిగుబడిని దృష్టిలో పెట్టుకొని ఓటీఆర్ చేయాలన్నారు. ప్రతి మిల్లులో సైంటిఫిక్ కౌంటింగ్, టెస్ట్ మిల్లింగ్, ఓటీఆర్ పరీక్షలు నిర్వహించి వాస్తవ రికవరీపై నివేదిక ఇవ్వాలని కోరారు. ఒకటి, రెండు మిల్లుల్లో షార్టేజీ ఉంటే దాని ఆధారంగా మొత్తం పరిశ్రమను అనుమానించడం సరికాదన్నారు. ప్రభుత్వ ధాన్యాన్ని ఉద్దేశపూర్వకంగా విక్రయించి పరారైన డిఫాల్టర్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి తప్పులకు మిగతా మిల్లర్లను బాధ్యులను చేయవద్దన్నారు. గతంలో రా రైస్ రికవరీ 67-69 శాతం వరకు ఉండేదని, ప్రస్తుతం అనేక సందర్భాల్లో 50 శాతానికి మించడం లేదన్నారు. అధిక దిగుబడి వచ్చే వరి వంగడాల సాగుతో నూకలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం 67 శాతం రికవరీ లక్ష్యంతో పాటు ఆలస్యానికి 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ విధించడం భారంగా మారిందన్నారు. బాయిల్డ్ రైస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, రా రైస్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. అవసరమైతే ధాన్యాన్ని ప్రభుత్వానికే అప్పగించేందుకు సిద్ధమన్నారు. విద్యుత్, కార్మికులు, రవాణా, యంత్రాల నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగినా మిల్లింగ్ ఛార్జీలు ఏళ్లుగా మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్‌కే బ్లెండింగ్, షార్టెక్స్ యంత్రాల ఏర్పాటుకు భారీగా పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందన్నారు. రవాణా, మిల్లింగ్ తదితర విభాగాల్లో సుమారు రూ.200 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, ఏడాది కాలంగా బిల్లులు చెల్లించకపోవడంతో పరిశ్రమపై ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించి మిల్లింగ్ పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా మిల్లింగ్ చేసి సీఎంఆర్ అందించడానికి దాదాపు రెండేళ్లు పట్టే పరిస్థితి ఉందని, కొత్త ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం లేకుండా పోయిందన్నారు.రాష్ట, కేంద్ర ప్రభుత్వాలు ఇండస్ట్రీ పై పునరాలోచన చేయాలన్నారు.డబుల్, ట్రిబుల్ కోటాల పేరుతో అదనపు భారం మోపవద్దని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రంలోని రెండు మిల్లర్ల సంఘాలు ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామాయంపేట అధ్యక్షుడు ఇ. శ్రీనివాస్, శివకుమార్, రమేష్, జగదిషం, రాజులు, నర్సింలు, వేణు, అశోక్, శ్రీధర్, రాము, శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకుంటూ అభివృద్ధి బాటలో ముందుకు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నాం
- 11వ వార్డు రాంనగర్ కాలనీలో నూతన రోడ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాంనగర్ కాలనీలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ గురువారం పరిశీలించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం కాలనీ అభివృద్ధికి చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు. రాంనగర్ కాలనీలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. గతంలో వర్షాకాలంలో బురద, గుంతలతో కాలనీ వాసులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, సీకేజీ యువసేన సభ్యులతో కలిసి నూతనంగా నిర్మించిన రోడ్లను పరిశీలించారు. రహదారుల నిర్మాణ పనుల నాణ్యతపై ఆరా తీసి, చేపట్టిన పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని సంబంధిత వారికి సూచించారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడతామని చైర్మన్ తెలిపారు. ప్రతి వార్డులోనూ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, ఆశీస్సులతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ వాసులు, సీకేజీ యువసేన సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షర స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు




**తూప్రాన్ సెప్టెంబర్ 03 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని అక్షర స్కూల్ లో గురువారం రోజు ఘనంగా ముందుస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను చిన్నారులచే శ్రీకృష్ణుడి వేషాధారణలతో ఆటపాటలతో అలరించాయి

## పంటను పరిశీలించిన అధికారులు

**మునిపల్లి, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్):**



ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో పంటల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కంకోల్ గ్రామంలోని రైతు వీరన్న పాటిల్ కంది పొలాన్ని వ్యవసాయ అధికారులు గురువారం పరిశీలించారు. ఏవో అనిత, ఏఈఓ నికిత పంట పరిస్థితిని పరిశీలించి రైతుకు పలు సూచనలు చేశారు. కంది పంటకు తెగుళ్లు, పురుగుల నివారణకు సూచించిన మందులను పిచికారీ చేసుకుంటే పంట ఆరోగ్యంగా ఉండి మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని రైతుకు సూచించారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు



- సంబురాల్లో బాగంగా నిడమానూరులో ర్యాలీ

**నిడమనూరు,సెప్టెంబర్03,సిరి న్యూస్:**

నల్గొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి ఆదేశాలనుసారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిడమనూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ సంబరాల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు అములు చేస్తున పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, నిడమానూరు సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ముంగి శివ మారయ్య, ఉన్నం సత్యనారాయణ, పోలే డేవిడ్, గంగుల శ్రీను, కుంచం సతీష్, బుర్రి వెంకన్న , పోలే రవి, చర్క శ్రీను, మేరెడ్డి వెంకట్ రమణ, అలంపల్లి కృష్ణ, పరమేశ్ యాదవ్, సింగం రామలింగం, నాగయ్యా, నాగిరెడ్డి, దయాకర్, పురుషోత్తం రెడ్డి, శ్రీను, కమలా తుకారాం, మల్లేష్, సైదచారి, సోమనపోయిన శ్రీను, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

**తూప్రాన్ సెప్టెంబర్ 3 సిరి న్యూస్**

తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 100 గ్రాముల గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారించగా వారితో పాటు మరో ముగ్గురు నిందితులు ఉన్నట్టుగా విచారణలో తెలుపడం

తొ గురువారం తూప్రాన్ సిఐ వెంకట్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న గంజాయితో చట్టపరమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు

ఈ కేసును చేదించిన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు ఎస్ఐ యాదగిరి పోలీస్ సిబ్బందిని అభినందించిన డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తూప్రాన్ పోలీసుల హెచ్చరిక గంజాయి వంటి మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేసిన కలిగి ఉన్న సేవించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ పోలీసులు తెలిపారు



# అనుమతులు లేని క్లినిక్లపై అధికారుల కొరడా...



- హత్నూర, దౌల్తాబాద్‌లో ఏడు క్లినిక్లు సీజ్..
- రెండు క్లినిక్లకు రూ.25 వేల చొప్పున జరిమానా..

**హత్నూర, సెప్టెంబర్ 03,(సిరి న్యూస్)**

నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. గురువారం డిఐఓ డాక్టర్ శశాంక్ దేశ్ పాండే ఆధ్వర్యంలో హత్నూర మండల కేంద్రంలో మూడు, దౌల్తాబాద్‌లో నాలుగు క్లినిక్లలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా వైద్యం అందిస్తున్నట్లు గుర్తించిన ఆయా క్లినిక్లను సీజ్ చేశారు. దౌల్తాబాద్‌లోని లైఫ్ కేర్ క్లినిక్ను సీజ్ చేయడంతో పాటు రూ.25 వేల జరిమానా విధించినట్లు డిఐఓ డాక్టర్ శశాంక్ దేశ్ పాండే తెలిపారు. అలాగే దేవి క్లినిక్పై కూడా చర్యలు తీసుకుని సీజ్ చేయడంతో పాటు రూ.25 వేల జరిమానా విధించినట్లు వెల్లడించారు.

ఆర్ఎంపీలు, పీఎంపీలు నిబంధనల ప్రకారం కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాల్సి ఉండగా, కొందరు సెలైన్లు ఎక్కించడం, ఇంజక్షన్లు ఇవ్వడం, రోగులకు మందులు రాయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్లపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డిఐఓ పేర్కొన్నారు. అలాగే మెడికల్ షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు పొందడంతో పాటు, అర్హత కలిగిన ఫార్మసిస్టుల ఆధ్వర్యంలోనే మందుల దుకాణాలను నిర్వహించాలని సూచించారు. దౌల్తాబాద్ పీహెచ్‌సీ పరిశీలన తనిఖీల అనంతరం డిఐఓ డాక్టర్ శశాంక్ దేశ్ పాండే దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో జిల్లా హెల్త్ సూపర్వైజర్ రాజేందర్ రెడ్డి, డిఐఓ అసిస్టెంట్ శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# రేపటినుంచి ధనీ హుజూర్ స్వామీజీ పవిత్ర భండారా ఉత్సవం

**దయాల్‌బాగ్ (ఆగ్రా), సెప్టెంబర్ 3:**

రాధాస్వామి మత ప్రవర్తకులు, మొదటి సంత్ సత్‌గురువు అయిన పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ జయంతి సందర్భంగా శుక్రవారం జన్మాష్టమిని పురస్కరించుకొని పవిత్ర భండారా ఉత్సవాన్ని ఆగ్రాలోని దయాల్‌బాగ్ లో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్టు మీడియా అధికారి జితేంద్ర కాంత్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్ స్వామీజీ మహారాజ్ 1818 ఆగస్టు 2425 మధ్య పవిత్ర జన్మాష్టమి రాత్రి ఆగ్రాలోని పన్నీ గలీలో సేఠ్ శివ్ దయాల్ సింగ్ జీ గా అవతరించారు. ఆయన జీవుల ఉద్ధరణకు నిజ్ ఘర్ ప్రాప్తికి ప్రత్యక్ష మార్గమైన సూరత్‌శబ్ద యోగాన్ని ప్రకాశింపజేసి, 1861 ఫిబ్రవరి 15 వసంత పంచమి రోజున సర్వసాధారణ సత్సంగీయులకు రాధాస్వామి సత్సంగ ద్వారాలను తెరిచారు. కాగా సెప్టెంబర్ 2 నుండి 6 వరకు భండారా వారం జరుపుకుంటారు. సెప్టెంబర్ 4న దేశవిదేశాల్లోని వివిధ శాఖలలో కూడా అత్యంత భక్తితో నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తూర్పు రాష్ట్రాలు మరియు యూరప్ నుండి అనుమతించబడిన శాఖల సత్సంగీ సోదర సోదరీమణులు మరియు రిజిస్టర్డ్ జిజ్ఞాసులు దయాల్‌బాగ్‌కు విచ్చేయనున్నారు. శుక్రవారం ఉదయం పవిత్ర ఆరతి మరియు రెండవ సెషన్‌లో పొలాలలో పవిత్ర భండారా నిర్వహించబడుతుందని జితేంద్రకాంత్ శర్మ వివరించారు.

# వరదల్లో 91 ఏళ్ల వృద్ధురాలి పోరాటం

- రెండు గంటలపాటు బురద నీటిలోనే

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :**

నేపాల్‌ను అతలాకుతలం చేస్తున్న వరదల్లో 91 ఏళ్ల వృద్ధురాలి పోరాటం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మెడ వరకు బురదలో కూరుకుపోయి, జేసీబీ స్కూప్‌లో కూర్చుని ఉన్న గుణ మాయ బోహరా చిత్రం ఈ విపత్తులో ఆశకు, మొక్కవోని సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. నువాకోట్‌లోని దేవీఘాట్‌లో ఉన్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆశ్రమంలోని వారు అల్పాహారం తీసుకుంటున్న సమయంలో ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. చాలామంది పై అంతస్తులకు పరుగులు తీసినప్పటికీ కొందరు తప్పించుకోలేకపోయారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. కింది అంతస్తులోని గదిలో ఉన్న గుణ మాయ బోహరా వరద నీరు వేగంగా గదిలోకి వస్తున్నా ధైర్యం కోల్పోలేదు. కాళ్లకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ కిటికీ తలుపులు తెరిచి రెండు నుంచి మూడు గంటలపాటు బురద నీటిలో తన తలను పైకి ఉంచి ప్రాణాలతో నిలిచారు. స్థానిక వలంటీర్లు ఆమెను గుర్తించి సురక్షితంగా వెలికితీశారు. అనంతరం ఆమెను, మిగిలిన వారిని ఖాట్మండులోని ఒక తాత్కాలిక శిబిరానికి తరలించారు. ప్రస్తుతం వారంతా ఆహారం, వైద్య సదుపాయాలతో క్షేమంగా ఉన్నారు. ఈ వరదల వల్ల నేపాల్‌లో ఇప్పటివరకు 1,252 మంది మరణించినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నేపాల్‌లో సుమారు 4,216 మంది, టిబెట్‌లో మరో 541 మంది గల్లంతయ్యారు.

# గ్రామాభివృద్ధికి రూ.2.23 లక్షల విరాళం

- రైతు భరోసా సాయానికి తన సొంత నిధులు జత చేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

**గుమ్మడిదల, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్ ):**



గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామపంచాయతీకి రూ.2,23,850 భారీ విరాళాన్ని అందజేశారు. గ్రామాభివృద్ధి కోసం ఆయన అందించిన ఈ విరాళంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శాసనసభ్యుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ పరిధిలో శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి రైతు భరోసా పథకం కింద అందిన రూ.1,11,925 రూపాయలతో పాటు తన సొంత నిధులను జత చేశారు. దీంతో మొత్తం రూ.2,23,850ను గ్రామాభివృద్ధి కార్యక్రమాల కోసం గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు. రైతులకు అందే ప్రభుత్వ సాయంతో పాటు తన సొంత నిధులను కూడా జత చేసి గ్రామాభివృద్ధికి ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంతో ఉన్న అనుబంధాన్ని చాటుతూ శాసనసభ్యుడు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడి వ్యక్తిగత సహాయకుడు రామకృష్ణ, రంగారావు, ఉషా మాలిని, దొడ్డపనేని సురేష్, సర్పంచి కొత్త కొండ భాస్కర్, ఉప సర్పంచి ప్రవీణ్ అశోక్ చారి, వార్డు సభ్యులు ఇస్తారి భాస్కర్, రాచమల్ల రాజుగౌడ్, కొత్తపేట కృష్ణ, సంపంగి మౌనిక, కొండని నీలావతి, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, మాజీ ఉప సర్పంచి కొండని హనుమంతు, మాజీ వార్డు సభ్యుడు యాట దయానంద్, గ్రామస్తులు సంపంగి రవి, కొండని ఆగేష్, కంజర్ల రవి, గొట్టిముకుల రాజు, నీరుడి శ్రీనివాస్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల కోసం పాదయాత్ర చేస్తా: కేటీఆర్





- సెప్టెంబర్ 14 లోపు సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల షెడ్యూల్ ఇవ్వాలి
- లేకుంటే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర
- 2003లో కేసీఆర్ పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 సిరి న్యూస్:**

రైతన్నల పంటలను కాపాడేందుకు మరోసారి పోరాటానికి సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రైతుల పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు, ఎంత మేరకు విడుదల చేస్తారో స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. మిర్యాలగూడ రైతు మహాధర్నాలో మాట్లాడిన కేటీఆర్.. సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువ రైతులకు చుక్క నీరు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు లేక కాదు.. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్‌బౌల్‌గా పేరుగాంచిన మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. కానీ నేడు అదే ప్రాంతంలో రైతులు తమ పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మిర్యాలగూడ మాత్రమే కాకుండా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ధీమాగా వ్యవసాయం చేసిన రైతులు నేడు పంటలు ఎండిపోతుంటే నీళ్లు వస్తాయో రావో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెరిగిన ఆర్థిక సాయం, కౌలు రైతులకు మద్దతు, పంటలకు బోనస్ వంటి హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా స్పందించడం లేదని విమర్శించారు. సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్ చేపట్టిన కోదాడహాలియా పాదయాత్రను కేటీఆర్ గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నీరు విడుదల చేయించడంలో కేసీఆర్ విజయం సాధించారని చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. "సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు? ఎన్ని తడులకు నీళ్లు ఇస్తారు? ఎంత మేరకు నీరు అందిస్తారు? అనే విషయాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. లేకుంటే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు నేనే స్వయంగా పాదయాత్ర చేస్తా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, నీటిపారుదల శాఖ రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులను అనిశ్చితిలో ఉంచకుండా పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా కేసీఆర్ ఉన్నారని, బీఆర్ఎస్ మొత్తం రైతాంగం పక్షాన నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అసెంబ్లీలోనూ రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అక్కడ సమాధానం రాకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. "రైతుల కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం స్పందించకపోతే కేసీఆర్ స్ఫూర్తితో రైతన్నలతో కలిసి పాదయాత్ర చేసి వారి హక్కుల కోసం పోరాడతాం" అని కేటీఆర్ తేల్చిచెప్పారు.



# రైతుల నీటి సమస్యల పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక నాయకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 సిరి న్యూస్:**

**ప్రధానాంశాలు:**

ప్రభుత్వం పై విమర్శలు: సాగర్‌లో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ పంటలకు నీళ్లివ్వడంలో కాంగ్రెస్ మంత్రులు విఫలమయ్యారని, తమ పదవులను కాపాడుకోవడానికే పరిమితమయ్యారని విమర్శించారు. నీటి మట్టాల పోలిక: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిమట్టం 510 అడుగులు ఉన్నప్పుడే తాగునీటి అవసరాలకు నీరు అందించామని, ఇప్పుడు 537 అడుగుల నీటిమట్టం అందుబాటులో ఉన్నా సాగునీరు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పై ధ్వజం: స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ధర్నాలు చేయడం కాకుండా, ధైర్యముంటే ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రుల ఇళ్ల ముందు ధర్నా చేసి రైతులకు నీరు తీసుకురావాలని సవాలు విసిరారు. తెలంగాణ నీటి వాట: శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమానికి పిలుపు: గతంలో కేసీఆర్ ఒంటరిగానే పోరాడి సమైక్య పాలకుల మెడలు వంచి నీళ్లు తెచ్చినట్లే, ఇప్పుడు కేటీఆర్ నాయకత్వంలో పాదయాత్రో లేక దండయాత్రో చేసి ఎడమ కాలువ రైతులకు సాగునీరు అందే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.





## ముడతలు,వలయాలు ఇలా తొలగిద్దాం



వయసు పెరిగే కొద్దీ ముఖంపై ముడతలు, కండ్ల కింద వలయాలు అందాన్ని దూరం చేస్తాయి. ఈ ముడతలు, వలయాలను గోరు వెచ్చని నీళ్లు తరిమికొడతాయి. వెడల్పాటి గిన్నెలో గోరువెచ్చని నీళ్లు పోసి.. అందులో 20 సెకండ్ల పాటు ముఖాన్ని ఉంచండి. శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయితే, పదేసి సెకండ్ల చొప్పున రెండు, మూడుసార్లు ముఖం అంతా మునిగేలా తలను నీళ్లలో ఉంచాలి. తర్వాత మెత్తటి వస్త్రంతో ముఖాన్ని తుడుచుకోవాలి. గోరువెచ్చని నీళ్లతో ముఖం కడగడం వల్ల చర్మం తాజాగా మారి ముడతలు తగ్గుముఖం పడతాయి. మొటిమలు, మచ్చలు కూడాతగ్గతాయి. రక్తప్రసరణ మెరుగై చర్మం మెరుస్తుంది. గోరువెచ్చని నీళ్లు చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తాయి. దుమ్ము, ధూళి, మేకప్ వల్ల మూసుకుపోయిన స్వేదరంధ్రాలను తెరుస్తాయి. ఫలితంగా చర్మానికి మంచి నిగారింపు వస్తుంది



# ఏడుపూ మంచిదే..!

ఏడుపుకు మనిషికి అవినావ సంబంధం ఉంటుంది. పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకు మనిషికి కన్నీళ్లు తోడుగా ఉంటాయి. కష్టాలు, కన్నీళ్లు కామన్ గా వస్తూ ఉంటాయి. బాగా సంతోషం కలిగినా కన్నీళ్లే వస్తాయి. .. విపరీతమైన బాధలోనూ దు:ఖం పొంగివస్తుంది. అయితే కన్నీరంతా దు:ఖమేమీ కాదు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కూడా కన్నీళ్లు వస్తాయి.. అలా అని ఏడుస్తున్నట్లు దాని అర్థం కాదు కదా.

అయితే కొన్ని సందర్భాలలో ఇంట్లో ఎవరైనా ఏడుస్తుంటే ఏడువు ఏం నష్టం లేదు అని అంటుండటం మనం వింటుంటాం. పెద్దలు ఆ మాట ఊరికే అనలేదండోయ్. ఏడుపు వల్ల చాలా ప్రయోజనాలే ఉన్నాయండి. అందుకే ఎంత ఏడిస్తే అంత మంచిది అని అంటుంటారు మన పెద్దలు. సహజంగా ఏడుపు వచ్చేస్తేనే ఏడుపు వల్ల లభించే ప్రయోజనాలను పొందగలుగుతాము. ఏడుపు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే ఇటీవల కొంతకాలంగా లాఫింగ్ క్లబ్ ల మాదిరిగా క్రయింగ్ క్లబ్ లు కూడా వచ్చేస్తున్నాయి. అయితే అసలు ఏడుపు వల్ల ఏం ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు చూడండి.

ఏడుపు వల్ల ప్రయోజనాలివే

ఏదైనా గాయం జరిగినప్పుడు నొప్పి తట్టుకోలేక గట్టిగా ఏడ్చేస్తుంటాం. ఇదీ ఒకందుకు మంచిదేనట. కన్నీళ్లలో ఒకరకమైన పెయిన్ కిల్లర్ ఉంటుందట. బాగా ఏడ్చిన తర్వాత నొప్పి తగ్గినట్లు అనిపించడానికి ఇదే కారణం.

ఏడుపు చర్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా? ఏడ్చే సమయంలో మొఖంలో రక్త ప్రసరణ పెరిగి చర్మానికి కొత్త నిగారింపు వస్తుంది.

మనసారా ఏడ్చినప్పుడు మనసులోని చేదు జ్ఞాపకాలు మసకబారిపోతున్న ఫీలింగ్ వస్తుంది.

కన్నీళ్లతో పాటు కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ కూడా బయటకి వెళ్లిపోతుంది. అందువల్ల బాగా ఏడ్చిన తర్వాత మనసు తేలికపడుతుంది.

ఏడ్చినప్పుడు కన్నీళ్లు వస్తాయి. కన్నీళ్లు మన కళ్లను పొడిబారనీయవు. బైక్ కు ఇంజిన్ ఆయిల్ ఎలా పనిచేస్తుందో కళ్లకు సహజసిద్ధమైన లూబ్రికెంట్స్ ఇవి. ఎక్కువగా సంతోషంగా ఉంటే మనసారా నవ్వుతాం. ఓ అంచనా ప్రకారం మనసారా నవ్వినప్పుడు 1.3 క్యాలరీలు కరిగిపోతాయి..మనసారా ఏడ్చినప్పుడు కూడా అంతే క్యాలరీలు కరిగిపోతాయంట.

# ధనియాలతో ఇన్ని లాభాలున్నాయా?



**మనం ఇంట్లో ఉపయోగించే ఆహార దినుసులలో ధనియాలు ఒకటి. వంటల్లో ధనియాలకు ఉండే ప్రాముఖ్యత అంతా కాదు. ధనియాలు అనేక అనారోగ్య సమస్యలకు మంచి దివ్య ఔషధంలా పనిచేస్తాయి. మన శరీరానికి కావలసిన ఆరోగ్య ప్రయోజనాలను ధనియాలు ఇస్తాయి. ఇక ధనియాలు మనకు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.**

### మధుమేహం కంట్రోల్ చేసుకోవచ్చు..!




ధనియాలు మధుమేహాన్ని నివారించడానికి అద్భుతంగా పనిచేస్తాయి. మధుమేహం రాకుండా ధనియాలు కాపాడుతాయి. ధనియాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి ధనియాల పొడిని ఒక గ్లాసు నీళ్లల్లో మరిగించి చల్లార్చి తీసుకుంటే ఎంతో బాగా పనిచేస్తుంది.

### లివర్ ఆరోగ్యం

ధనియాలు రోజు తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ధనియాలు మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. అనేక చర్మ సమస్యలను తగ్గించడంలో ధనియాలు కీలకంగా పనిచేస్తాయి. గజ్జి, దురదలు, దద్దుర్లు, వాపులు వంటి వాటిని ధనియాలు తగ్గిస్తాయి.



### ధనియాలతో కొలెస్ట్రాల్ కు చెక్

అధిక బరువుతో బాధపడేవారు ధనియాల నీళ్లను తాగడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. రక్తంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ధనియాలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గించడానికి కూడా ధనియాలు ఉపయోగపడతాయి.




### నార్మల్ పీరియడ్స్ కోసం..

రక్తస్రావం అధికంగా అవుతున్నవారు ధనియాల నీళ్లను మరిగించి తేనె లేదా పటిక బెల్లం కలుపుకుని తాగితే రక్తస్రావం తగ్గి పీరియడ్స్ నార్మల్ గా వచ్చే అవకాశం ఉంటుంది. ధనియాలు మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ని ఎదుర్కోవడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. మన శరీర ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మ సౌందర్యానికి కూడా ధనియాలు ఉపయోగపడతాయి.




### జీర్ణవ్యవస్థకు మేలు

ధనియాలు మన జీర్ణవ్యవస్థను కాపాడతాయి. ధనియాలు మన బరువు తగ్గడానికి ప్రధానంగా దోహదం చేస్తాయి. ధనియాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అందుకు తగినట్టు మనం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యానికి ధనియాలు నిజంగా వరం అని చెప్పాలి.





## నిద్రతోనే మానసిక ఆరోగ్యం



నిద్ర మన శరీరానికి, మానసిక ఆరోగ్యానికి ఎంతో కీలకమైంది. కాగా నిద్ర తగ్గినా, అస్సలు లేకపోయినా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. సరైన నిద్ర అనేది శారీరక మానసిక సమస్యలను పరిష్కరిస్తుంది. మన ఆహారపు అలవాట్లు, నిద్ర మన శారీరక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి.

అదే విధంగా మన మానసిక ఆరోగ్యం కూడా చాలా ఎక్కువగా ప్రభావితమవుతుంది. నిద్ర మన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఒత్తిడి మరింతగా పెరిగి డిప్రెషన్ బారిన పడాల్సి వస్తుంది. దీని కారణంగా మానసిక సమస్యలు తలెత్తి జ్ఞాపక శక్తి తగ్గుతుందని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు.

సుదీర్ఘకాలం నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని సైకియాట్రిస్ట్ లు వెల్లడిస్తున్నారు. ఇది పలు సమస్యలకు తగిన పరిష్కారాలకు సరైన నిర్ణయం తీసుకోలేకపోవడంపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది.

నిద్ర సరిపోకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుంది. అటువంటి పరిస్థితులలో, మానసికంగా దృఢంగా ఉండటానికి, మానసిక స్థితి నియంత్రణకు ప్రతిరోజూ ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరం అని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఇది మెదడు పనితీరుకు మద్దతు ఇవ్వడం, రోజువారీ ఒత్తిడిని తొలగించడానికి ,మానసిక ప్రశాంతతను మెరుగుపరచడమేకాకుండా, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

తద్వారా మానసికంగా హెల్తీగా ఉండొచ్చు. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నిద్ర అవసరమని వైద్యులు చెబుతున్నారు. మనం నిద్రపోతున్నప్పుడు, మన మెదడుకు జ్ఞాపకాలను నిల్వచేసుకోవడానికి, భావోద్వేగాలను ప్రాసెస్ చేయడానికి కోలుకోవడానికి అవకాశం ఉంటుంది.

నిద్ర లేకపోవడంఅనేది నిద్ర ఈ ప్రక్రియలకు అంతరాయం కలిగిస్తుంది. దీని కారణంగా దేని మీద శ్రద్ధ పెట్టలేరు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

# రైతులను కన్నీటి 'గోస' పెడుతున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన..రైతుల కళ్లల్లో కన్నీళ్లు
- వ్యవసాయ,సాగునీటి రంగాలు సంక్షోభంలో
- యూరియా కోసం అన్నదాతల అవస్థలు
- రూ.15 వేల రైతుబంధు ఏమైంది?
- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కేసీఆర్ పాలన కోసం రైతుల ఎదురుచూపులు
- యాప్‌లో యూరియా.. చేతికందని ఎరువు
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

2




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి


People's Voice వార్తపత్రిక

శుక్రవారం
సెప్టెంబర్-4-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 237

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 6

పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న దందా

పాటి గ్రామం సర్వే నంబర్ 269లో 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో 'ఎస్ఎస్ఆర్' ప్లాంట్ నిర్వహణ

- సాగు కోసం ఇచ్చిన భూమిని వాణిజ్య అవసరాలకు మళ్లించారు..
- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన స్థానికులు
- కొల్లూరు సర్వే నంబర్ 191లో మరో కాలుష్య ప్లాంట్
- కాలుష్యకారక ప్లాంట్లకు అనుమతులు ఇచ్చింది ఎవరంటూ ప్రశ్నలు
- గాలి, ధూళి, శబ్ద కాలుష్యంతో గ్రామస్తుల నిత్యం నరకయాతన
- కబ్జాలకు గురవుతున్న రూ.కోట్ల విలువైన సర్కార్ భూములు
- స్థానిక అధికారులపై ఆరోపణలు
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న స్థానికులు



# ఆర్ఎంసీ బరితెగింపు అసైన్డ్ భూమినీ వదల్లే!

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ ప్లాంట్ల జోరు

రామచంద్రపురం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 3(సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో అక్రమ రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) ప్లాంట్ల వ్యవహారం రోజుకో కొత్త మలుపు తిరుగుతూ ప్రకంపనలు సృష్టిస్తోంది. నివాస ప్రాంతాలు, పాఠశాలల సమీపంలో ఈ ప్లాంట్ల కాలుష్య కార్యకలాపాలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతుండగానే.. తాజాగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను సైతం ఆక్రమించి ప్లాంట్లు నడుపుతున్నారన్న సంచలన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నిరుపేదల సాగు కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాల్లోనే ఎలాంటి భయం లేకుండా భారీ ఆర్ఎంసీ యూనిట్లను ఏర్పాటు చేస్తుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

3

# కాలువల్లో నీళ్లు పారట్లేదు.. తుమ్మ చెట్లు మొలుస్తున్నాయి

- ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు
- కేసీఆర్ హయాంలో 85 శాతం పూర్తయిన టన్నెల్..
- మిగిలిన 300 మీటర్లు తవ్వలేని చేతకాని ప్రభుత్వం
- పిల్ల కాలువలకు రూ.50 కోట్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితి..
- ఎండుతున్న 50,000 ఎకరాలు..
- బసవేశ్వర, సంగమేశ్వర, ఘనపూర్ ఆనకట్ట పనులు నిలిపివేసి రైతుల ఆగం చేస్తున్న రేవంత్ సర్కార్

6

ఆగిపోయిన నర్సాపూర్ కాలువ వద్దే రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సెల్ఫీ చాలెంజ్

- వెంటనే ఆగిపోయిన నర్సాపూర్ కాళేశ్వరం కాలువ పనులు ప్రారంభించాలి..
- మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్





## శ్రమ జీవుల గుండెల్లో వెలిగిన

# ఎర్ర సూరీడు!

## కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార విఠల్ రెడ్డి

### నేడు చిలుముల 110వ జయంతి

హంగు, ఆర్భాటాలు, ఆడంబరాలకు దూరంగా ఉన్న మహోన్నతుడు

- నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఏకంగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా
- బడుగు బలహీన వర్గాల కోసం వేలాది ఎకరాల భూముల పంపిణీ
- పెత్తందారీ శక్తులపై రాజీలేని పోరాటాలు
- పదవిని పేద ప్రజల సేవకు మాత్రమే ఉపయోగించిన గొప్ప నేత
- శ్రమజీవుల పక్షాన అసెంబ్లీని శాసించిన అసలైన ప్రజా గొంతుక

5

తరతరాలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం





# రైతులను కన్నీటి 'గోస' పెడుతున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన..రైతుల కళ్లల్లో కన్నీళ్లు..
- వ్యవసాయ,సాగునీటి రంగాలు సంక్షోభంలో..
- యూరియా కోసం అన్నదాతల అవస్థలు..
- రూ.15 వేల రైతుబంధు ఏమైంది?
- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి...
- కేసీఆర్ పాలన కోసం రైతుల ఎదురుచూపులు..
- యాప్‌లో యూరియా.. చేతికందని ఎరువు...
- రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరిలో
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి



మెదక్ , సెప్టెంబర్,03(సిరి న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ,సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు.. దాదాపు వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు.


బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద వంటవార్పు నిర్వహించారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. సదస్సుకు తరలివచ్చిన ప్రతి రైతుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు పోరాడి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడంతోపాటు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశామని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఎంతో చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతి కల్పించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేశారని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు.యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు బంధు కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ఒకవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు టికెట్ ధరలు పెంచారని, బస్సుల సంఖ్య తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని విమర్శించారు. రైతుల కష్టాలను చూసి కేసీఆర్ గుండె తల్లడిల్లుతోందన్నారు.కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.*ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ..* కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యూరియా పంపిణీలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను వారు వివరించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి వసతుల కల్పన వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు,కౌన్సిలర్ లు,వివిధ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, పిఏసిఎస్ చైర్మన్ లు రైతులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### రైతులకు ఆప్యాయంగా అన్నం వడ్డించిన పద్మక్క..

రైతుల సమరభేరి సదస్సు అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి ఆప్యాయత చాటుకున్నారు. సదస్సుకు హాజరైన రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు స్వయంగా అన్నం వడ్డించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి భోజనం వడ్డిస్తూ ఆప్యాయంగా పలకరించారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు ఎవరూ భోజనం చేయకుండా వెళ్లవద్దని.. అందరూ భోజనం చేసి వెళ్లాలని కోరారు. సదస్సుకు దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి స్వయంగా భోజనం వడ్డించడం పలువురిని ఆకట్టుకుంది.''రైతుల కోసం పోరాటం మాత్రమే కాదు.. వారి బాగోగులు చూసుకోవడం కూడా మన బాధ్యత'' అన్నట్టుగా పద్మా దేవేందర్‌రెడ్డి వ్యవహరించారు. రైతులతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని చాటుతూ స్వయంగా అన్నం వడ్డించడంతో కార్యక్రమంలో ఆప్యాయ వాతావరణం నెలకొంది.

- సాగు కోసం ఇచ్చిన భూమిని వాణిజ్య అవసరాలకు మళ్లించారు..
- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన స్థానికులు
- కొల్లూరు సర్వే నంబర్ 191లో మరో కాలుష్య ప్లాంట్
- కాలుష్యకారక ప్లాంట్లకు అనుమతులు ఇచ్చింది ఎవరంటూ ప్రశ్నలు
- గాలి, ధూళి, శబ్ద కాలుష్యంతో గ్రామస్తుల నిత్యం నరకయాతన
- కబ్జాలకు గురవుతున్న రూ.కోట్ల విలువైన సర్కార్ భూములు
- స్థానిక అధికారులపై ఆరోపణలు
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న స్థానికులు





# ఆర్ఎంసీ బరితెగింపు అసైన్డ్ భూమినీ వదల్లే!

## పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న దందా

### పాటి గ్రామం సర్వే నంబర్ 269లో 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో 'ఎస్ఎస్ఆర్' ప్లాంట్ నిర్వహణ

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ ప్లాంట్ల జోరు

**రామచంద్రపురం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 3(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో అక్రమ రెడీమిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) ప్లాంట్ల వ్యవహారం రోజుకో కొత్త మలుపు తిరుగుతూ ప్రకంపనలు సృష్టిస్తోంది. నివాస ప్రాంతాలు, పాఠశాలల సమీపంలో ఈ ప్లాంట్ల కాలుష్య కార్యకలాపాలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతుండగానే.. తాజాగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను సైతం ఆక్రమించి ప్లాంట్లు నడుపుతున్నారన్న సంచలన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నిరుపేదల సాగు కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాల్లోనే ఎలాంటి భయం లేకుండా భారీ ఆర్ఎంసీ యూనిట్లను ఏర్పాటు చేస్తుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### పాటి గ్రామంలో అసైన్డ్ భూమి కబ్జా

పటాన్‌చెరు మండలం పాటి గ్రామంలోని సర్వే నంబర్ 269లో ఉన్న సుమారు 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఎస్ఆర్ రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక నివాసి వెంకట్ రమణ రెడ్డి పటాన్‌చెరు తహశీల్దార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో నిరుపేదలకు జీవనోపాధి కల్పించేందుకు, సాగు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ భూమిని అసైన్డ్ పట్టాగా కేటాయించిందని, అయితే ఆ నిబంధనలను కాలరాసి వాణిజ్య పరమైన ఆర్ఎంసీ ప్లాంట్‌ను నెలకొల్పి నిరంతరం కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఇలా ప్రైవేట్ వ్యక్తులు తమ స్వలాభం కోసం వాడుకుంటున్నా రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వెనుకా అక్రమ దందా

ఇదిలా ఉండగా, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామం సర్వే నంబర్ 191లో కూడా ఇదే తరహా అక్రమాలు సాగుతున్నట్లు బహిర్గతమైంది. పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఫేజ్-1 ఇళ్ల వెనుక ఉన్న విలువైన ప్రభుత్వ భూమిలో సైతం ఆర్ఎంసీ ప్లాంట్లు ఏర్పాటు చేసి యథేచ్ఛగా నడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేలాది కుటుంబాలు నివసించే నివాస ప్రాంతాల నడుమ, సాక్షాత్తు ప్రభుత్వ స్థలాల్లో ఇలాంటి భారీ కాలుష్య కారక పరిశ్రమలు ఎలా వెలుస్తున్నాయని, వీటికి విద్యుత్, ఇతర శాఖల అనుమతులు ఎలా లభిస్తున్నాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### అధికారుల పాత్రపై అనుమానాలు

కళ్లముందే సర్కార్ భూములు ఆక్రమణకు గురవుతున్నా, నిబంధనలను గాలికొదిలేసి ప్లాంట్లు వెలుస్తున్నా సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రియల్, కన్‌స్ట్రక్షన్ నిర్వాహకుల నుంచి కింది స్థాయి అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయని, అందుకే ప్రభుత్వ భూముల్లో ప్లాంట్లు నడుస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాల్సిన రెవెన్యూ, మున్సిపల్ శాఖలు నిర్లక్ష్యం వీడకపోవడం వల్లే అక్రమార్కులు మరింత బరితెగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కాలుష్య కాసారం.. విచారణకు గ్రామస్తుల డిమాండ్..

పాటి, కొల్లూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల వినియోగంపై అధికారులు సమగ్ర క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఆయా సర్వే నంబర్లలో భూమి హక్కుల వివరాలు, అసలు కేటాయింపుల నిబంధనలు, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అనుమతులు ఉన్నాయా లేదా అన్న వాస్తవాలను అధికారులు శ్వేతపత్రం ద్వారా ప్రజల ముందుంచాలని కోరుతున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో నడుస్తున్న యూనిట్లను తక్షణమే తొలగించి, ప్రభుత్వ ఆస్తులకు కంచె వేసి రక్షణ కల్పించాలని స్పష్టం చేస్తున్నారు.

### కలెక్టర్ దృష్టి పెట్టాల్సిందే..

తెల్లాపూర్, కొల్లూరు, పాటి తదితర ప్రాంతాల్లో ఆర్ఎంసీ ప్లాంట్లపై వరుసగా ఫిర్యాదులు, ఆధారాలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం రికార్డుల కోసమే తూతూమంత్రంగా నోటీసులు ఇచ్చి కాలయాపన చేయకుండా, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించి తనిఖీలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన ప్లాంట్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకున్నప్పుడే ఈ ఆర్ఎంసీ మాఫియాకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు ముక్తకంఠంతో స్పష్టం చేస్తున్నారు.

























# రైతుల సంక్షేమాన్ని గాలికొదిలిన కాంగ్రెస్ సర్కార్

- ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలం
- వెయ్యి రోజుల పాలన సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు
- రైతన్నలను ప్రభుత్వం పూర్తిగా ఆగం చేసింది
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం

సంగారెడ్డి, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు, వంటావార్పు కార్యక్రమాలను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ భారీ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతుబంధు, రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకు రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అద్భుతంగా అమలు చేశామని గుర్తు చేశారు. రైతు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందేలా చూశామని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్, ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించామని పేర్కొన్నారు. రైతును కేంద్రంగా చేసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిందని కొనియాడారు.

### వెయ్యి రోజుల పాలనపై సంబరాలా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా సంబరాలు జరుపుకోవాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చింతా ప్రభాకర్ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా సంబరాలు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు,ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, ఆంజనేయులు, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, పట్టణ కార్యదర్శి వీరేశం తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రైతు హామీలను ప్రభుత్వం విస్మరించింది

- కేసీఆర్ హయాంలో పథకాలను నిలిపివేశారు
- యూరియా యాప్‌తోనూ రైతుల అవస్థలు
- ఓట్ల కోసం రైతులను పావులుగా వాడుకున్నారు
- మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్): కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ విధానాలపై ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో రైతు సదస్సు నిర్వహించారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామని, కాంగ్రెస్ పాలనలో రైతాంగం సంక్షోభంలోకి నెట్టబడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా క్రాంతికిరణ్ మాట్లాడుతూ.. పథకం ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించిందని ఆరోపించారు. ఓట్ల రాజకీయాల కోసం రైతులను పావులుగా ఉపయోగించుకుని వదిలేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులకు చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఓటు వేసిన నాయకులను ప్రజలు నిలదీయాలని క్రాంతికిరణ్ కోరారు.







# రైతు హామీలన్నీ అమలు చేయాలి

- రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు

గుమ్మడిదల, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న పలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం వెళ్తున్న హరీశ్ రావుకు గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి రైతులకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో పాటు రైతు భీమా, రైతు బంధు వంటి పథకాలను నిలిపివేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో 300 రోజులు ఢిల్లీ పర్యటనలకే పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం ఢిల్లీ పర్యటనలకే అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులు నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులు గుంతలమయంగా మారి ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అనేక చోట్ల రోడ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రైతులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రాజశేఖర్, మురళి, చక్రపాణి, సంజీవరెడ్డి, కిషన్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అనంతారం సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మంగయ్య, సూర్యనారాయణ, గోపాల్, సాయిరెడ్డి, కౌశిక్ గౌడ్, భాస్కర్ రెడ్డి, ప్రకాష్, పాల్గొన్నారు.

# శ్రమ జీవుల గుండెల్లో వెలిగిన ఎర్ర సూరీడు!



## కమ్యూనిస్టు ఉద్యమ ధ్రువతార విట్టల్ రెడ్డి

**నేడు చిలుముల 110వ జయంతి**

- నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఏకంగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా
- హంగు, ఆర్భాటాలు, ఆడంబరాలకు దూరంగా ఉన్న మహోన్నతుడు
- బడుగు బలహీన వర్గాల కోసం వేలాది ఎకరాల భూముల పంపిణీ
- పెత్తందారీ శక్తులపై రాజీలేని పోరాటాలు
- పదవిని పేద ప్రజల సేవకు మాత్రమే ఉపయోగించిన గొప్ప నేత
- శ్రమజీవుల పక్షాన అసెంబ్లీని శాసించిన అసలైన ప్రజా గొంతుక
- తరతరాలకు ఆదర్శప్రాయం విట్టల్ రెడ్డి సేవా స్ఫూర్తి

తెలంగాణ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో తనకంటూ ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించుకున్న నిస్వార్థ ప్రజానేత, మాజీ శాసనసభ్యుడు కీర్తిశేషులు చిలుముల విట్టల్ రెడ్డి 110వ జయంతి వేడుకలను ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా నేడు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. పోరాటాల గడ్డపై అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఎదిగి, పీడిత ప్రజల గొంతుకగా నిలిచిన విట్టల్ రెడ్డి.. కష్టజీవుల గుండెల్లో వెలిగిన ఎర్ర సూరీడుగా నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. జీవితాంతం ఎర్రజెండా నీడన కష్టజీవుల విముక్తి కోసమే పరితపించిన ఆయన, అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని తన ఊపిరిగా మార్చుకుని నడిచిన మహనీయుడు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):

### ఐదుసార్లు ఎమ్మెల్యేగా.. నిరాడంబర జీవనం

చిలుముల విట్టల్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అత్యంత ఆదర్శవంతమైనది. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల అపారమైన అభిమానంతో ఆయన ఏకంగా ఐదు పర్యాయాలు శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గర్జించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఏనాడూ పదవిని అధికార దర్పంగా గానీ, హోదాగా గానీ భావించలేదు. ఎలాంటి అంగు, ఆర్భాటాలు, ధనవ్యామోహానికి ఆమడదూరంలో ఉంటూ, సాదాసీదా ఖద్దరు దుస్తులతో నిత్యం గ్రామీణ పేదల మధ్యనే గడిపిన నిలువెత్తు నిరాడంబరత ఆయన సొంతం. ప్రజల బాధలను తన బాధలుగా స్వీకరించి పనిచేసే మానవతా దృక్పథమే ఆయనను ప్రజల మనిషిగా నిలబెట్టింది.



### వేలాది ఎకరాల భూపంపిణీ..

బడుగు, బలహీన, దళిత, గిరిజన వర్గాల ఆత్మగౌరవం కోసం, వారి భూహక్కుల కోసం విట్టల్ రెడ్డి సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్మరణీయం. భూస్వామ్య దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధుడిగా ఎర్రజెండా పట్టి కదంతొక్కిన ఆయన, పేదలకు భూమి దక్కాలనే లక్ష్యంతో విస్తృత ఉద్యమాలు నడిపారు. ఈ ప్రజాపోరాటాల ఫలితంగా వేలాది ఎకరాల భూములను భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయించి, వారి జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపిన ఘనత చిలుముల విట్టల్ రెడ్డికే దక్కుతుంది. శ్రమజీవి స్వయం సమృద్ధితో తలెత్తుకుని బతకాలన్నదే ఆయన జీవితాంతం కన్న కల.

### విద్యారంగానికి మహోన్నత సేవలు..

పేదరిక నిర్మూలనకు విద్యే అసలైన ఆయుధమని బలంగా విశ్వసించిన విట్టల్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గంలో విద్యా విప్లవానికి బలమైన బాటలు వేశారు. పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో నర్సాపూర్‌లో అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించడంలో కీలక భూమిక పోషించారు. అంతేకాకుండా, గ్రామీణ యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హత్నూర మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నెలకొల్పేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి దానిని సాధించిన ఘనత ఆయన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.


### చెరగని ప్రజా విశ్వసనీయత..

విట్టల్ రెడ్డి రాజకీయ జీవితం భావితరాలకు ఒక దిక్సూచి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన సిద్ధాంతం ఒక్కటే.. అది ప్రజాసేవ, నిస్వార్థ పోరాటం. అవినీతి, స్వార్థ ప్రయోజనాలు రాజ్యమేలుతున్న నేటి రాజకీయ వాతావరణంలో, తన జీవితాన్ని పూర్తిగా ప్రజలకే ధారపోసిన విట్టల్ రెడ్డి లాంటి నిస్వార్థ నాయకుడు ఉండటం ఆ ప్రాంత ప్రజల అదృష్టం. ఆయన చూపిన సేవా దృక్పథం, సమ సమాజ స్థాపన ఆశయాలు పార్టీలకతీతంగా రాజకీయ ప్రముఖుల చేత ప్రశంసలు అందుకున్నాయి. కాగా, నేడు విట్టల్ రెడ్డి 110వ జయంతి సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లో ప్రజాసంఘాలు, కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించనున్నారు.









# కాలువల్లో నీళ్లు పారట్లేదు.. తుమ్మ చెట్లు మొలుస్తున్నాయి

## ఆగిపోయిన నర్సాపూర్ కాలువ వద్దే రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సెల్ఫీ చాలెంజ్

- **ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు**
- **కేసీఆర్ హయాంలో 85 శాతం పూర్తయిన టన్నెల్..**
- **మిగిలిన 300 మీటర్లు తవ్వలేని చేతకాని ప్రభుత్వం**
- **పిల్ల కాలువలకు రూ.50 కోట్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితి..**
- **ఎండుతున్న 50,000 ఎకరాలు..**
- **బసవేశ్వర, సంగమేశ్వర, ఘనపూర్ ఆనకట్ట పనులు నిలిపివేసి రైతుల ఆగం చేస్తున్న రేవంత్ సర్కార్**
- **వెంటనే ఆగిపోయిన నర్సాపూర్ కాళేశ్వరం కాలువ పనులు ప్రారంభించాలి..**
- **మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్**

మెదక్/నర్సాపూర్, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్): తెలంగాణను సస్యశ్యామలం చేసిన కేసీఆర్ పాలన ఎక్కడ.. కాలువల్లో నీళ్లు పారక తుమ్మ చెట్లు మొలుస్తున్న కాంగ్రెస్ పాలన ఎక్కడ.. అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎక్కడికక్కడ నిలిచిపోయిన మల్లన్న సాగర్, కాళేశ్వరం కాలువ పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి గురువారం ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నర్సాపూర్ నియోజకవర్గం రెడ్డిపల్లి వద్ద ఆగిపోయిన కాలువల్లో మొలిచిన తుమ్మ చెట్ల వద్ద నిలబడి.. ప్రభుత్వ చేతకానితనాన్ని ఎండగడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాజెక్టులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని ఎండ కట్టారు.. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్, ఆందోల్, సంగారెడ్డి నియోజక వర్గాలకు సాగునీరు అందించాలని కేసీఆర్ ప్యాకేజీ 18, 19 కింద అద్భుతమైన ప్రణాళిక చేశారు. ఇక్కడి నుంచి చిన్న లిఫ్ట్ ద్వారా సింగూరులో గోదావరి నీళ్లు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది ఆయన సంకల్పమని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక పనులన్నీ పడావు పెట్టారు. బీఆర్ఎస్ హయాంలోనే మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్ వచ్చే 18 కిలోమీటర్ల టన్నెల్ పనుల్లో 85 శాతం పూర్తయ్యాయి. కేవలం 300 మీటర్ల పని మాత్రమే మిగిలింది. ఆ కొద్దిపాటి పని చేస్తే.. ఈ కెనాల్ ద్వారా నీళ్లు హల్దీ వాగులో పడి నిజాంసాగర్ వరకు గోదావరి జలాలు పరుగులు పెట్టేవి. అటు నిజామాబాద్, ఇటు మెదక్ జిల్లాల రైతులకు మేలు జరిగేది. కానీ ఆ పని చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. మొన్న సంగారెడ్డికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉరుములు లేని మెరుపుల్లా ఉచిత సలహాలు ఇచ్చారే తప్ప, జిల్లాలో ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టుల ఊసెత్తలేదు.

### మెదక్ జిల్లా అంటే సీఎంకు చిన్న చూపు..

మెదక్ జిల్లా అంటే మీకు ఎందుకంత చిన్నచూపు..మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ కింద ఉన్న పిల్ల కాలువలు తవ్వడానికి కేవలం రూ.50 కోట్లు ఇస్తే చాలు.. 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. ప్రాజెక్టులు, కెనాల్స్ పూర్తయినా.. పిల్ల కాలువలకు ఆ మాత్రం నిధులు ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రికి మనసు రావడం లేదని హరీష్ రావు దుయ్యబట్టారు. నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గాల్లో ఐదు లక్షల ఎకరాలకు నీరందించే బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను గాలికి వదిలేశారు. కేసీఆర్ గారు నిధులు మంజూరు చేసిన ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారు. దుబ్బాకలో 80 శాతం పూర్తయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నిలిపివేసి రైతులను గోస పెడుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు వస్తాయని చెబుతున్నా.. మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోవాలన్న కనీస సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎండాకాలంలోనూ హల్దీ, మంజీరా వాగుల మీద పదుల సంఖ్యలో చెక్ డ్యామ్‌లు మత్తడి దుంకాయి. ఇప్పుడు చుక్క నీరు లేక వెలవెలబోతున్నాయని చెప్పారు. కట్టిన ఇల్లు పుణ్యానికి పోయేలాగా.. అందంగా తీర్చిదిద్ది ఇచ్చిన రాష్ట్రాన్ని నడపడం కూడా రేవంత్ రెడ్డికి చేతకావడం లేదన్నారు. ఈ మూడేళ్లలో 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదు, కనీసం ఒక్క రూపాయి నిధులైనా విడుదల చేయలేదన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల పనులు తక్షణమే ప్రారంభించాలని, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను వెంటనే పూర్తి చేయాలనీ, మల్లన్న సాగర్ నుంచి నర్సాపూర్, ఆందోల్ కు నీళ్లు తీసుకొచ్చే కాళేశ్వరం కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న




సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఆగిపోయిన కాలువ పనులకు, వాటిలో మొలిచిన తుమ్మ చెట్లకు సజీవ సాక్ష్యంగా ఇక్కడి నుంచే సెల్ఫీ తీసి రేవంత్ రెడ్డి కి ట్యాగ్ చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి, ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించి తక్షణమే ఆగిపోయిన టన్నెల్, కాలువ పనులను, ప్రాజెక్టులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.